


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 07-04-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 204 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# హోదా హోరు

## తెదేపా సైకిల్ ర్యాలీ



వెంకటపాలెం: ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం చేస్తున్న అన్యాయంపై పోరాటం ఉద్ధృతం చేసినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రానికి నెరవేర్చాల్సిన హామీలపై కేంద్రం చేపుతున్న నిర్లక్ష్యానికి నిరసనగా ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని నియోజకవర్గాల్లో శుక్రవారం ఉదయం 8 గంటలకు సైకిల్, మోటార్ సైకిల్ యాత్రలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. దీనిలో భాగంగా రాజధాని పరిధిలో వెంకటపాలెం గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం నుంచి అసెంబ్లీ వరకూ చేపట్టిన సైకిల్ యాత్రలో చంద్రబాబు పాల్గొన్నారు. ముందు వెంకటపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఓ మహిళ రాజధాని నిర్మాణం కోసం తరువాయి 2లో

## రాజీనామాలతో వైకాపా



దిల్లీ: ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా వైకాపా ఎంపీలు లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్‌కు రాజీనామా పత్రాలు సమర్పించారు. కేంద్రం తీరు మారకపోతే తమ ఎంపీలు పార్లమెంటు సమావేశాల చివరి రోజు మూకుమ్మడిగా రాజీనామానాలు చేస్తారని వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. తమ అధినేత ఆదేశం మేరకు శుక్రవారం లోక్‌సభ నిరవధిక వాయిదా పడిన వెంటనే ఎంపీలు తమ రాజీనామా పత్రాలను స్పీకర్ సుమిత్రా మహాజన్‌కు అందజేశారు. అయితే దీనిపై స్పీకర్ స్పందిస్తూ రాజీనామాలపై ఓసారి పునరాలోచించుకోవాలని వారికి సూచించినట్లు సమాచారం. సభలోనే తరువాయి 2లో

## జనసేన పాదయాత్ర



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నమ్మకద్రోహం చేశాయని ఆరోపిస్తూ జనసేన, సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం అన్ని ప్రాంతాల్లో జాతీయ రహదారులు, ముఖ్య రహదారుల్లో పాదయాత్రలు నిర్వహిస్తున్నారు. విజయవాడ బెంజిసర్కిల్ నుంచి జాతీయ రహదారి మీదుగా రామవరప్పాడు వరకు సాగే యాత్రలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్, సీపీఎం, సీపీఐ కార్యదర్శులు పి.మధు, కె.రామకృష్ణ పాల్గొన్నారు. పవన్ తాను బస చేసిన హోటల్ నుంచి ఉదయం తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. పాదయాత్ర ప్రారంభానికి ముందు అంబేడ్కర్ విగ్రహానికి పవన్ కల్యాణ్ తరువాయి 2లో






## వైకాపా ఎంపీల రాజీనామా.. టీడీపీ ఎంపీలెక్కడ?

### మేము ఏం చెప్పామో.. అదే చేశాము - మీవారి చేత రాజీనామా చేయించండి

### చంద్రబాబుకు జగన్ ఛాలెంజ్



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదాను ప్రకటించకపోవడాన్ని నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎంపీలు తమ లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

ఈ మేరకు రాజీనామా లేఖలను లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్‌కు అందజేశారు. శుక్రవారం పార్లమెంట్ ఉభయ సభలు నిరవధిక వాయిదా పడిన అనంతరం వైసీసీ ఎంపీలు మేక్పాటి రాజ్‌మోహన్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, ప్రసాద్, మిథున్‌రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డి.. స్పీకర్‌ను కలిసి తమ రాజీనామా లేఖలను సమర్పించారు. రాజీనామాలపై పునరాలోచన చేసుకోవాలని స్పీకర్ సూచించినప్పటికీ తమ మాటకు కట్టుబడి ఉన్నామని ఎంపీలు తేల్చి చెప్పారు.

రాజీనామాలను స్పీకర్‌కు అందజేసిన అనంతరం అక్కడి నుంచి ఎంపీలంతా తరువాయి 2లో

### పిఎంజిఎస్‌వై రహదారులకు

## అటవీ క్లియరెన్స్ త్వరగా ఇవ్వాలి

- సాంకేతికతను వినియోగించుకుంటూ పనులు వేగంగా చేయాలి
- ఎక్కువ కాలం పెండింగ్ వున్న పనులను రద్దు చేయాలి
- జాతీయ గ్రామీణ రహదారుల అభివృద్ధి సంయుక్త సెక్రటరీ అల్కా



విశాఖపట్నం : ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన క్రింద రాష్ట్రంలో చేపడుతన్న పనులు అనేక చోట్ల అటవీ క్లియరెన్స్ సమస్య వలన ఆలస్యం అవుతున్నాయని, రహదారుల పనులకు అటవీ క్లియరెన్స్‌లు త్వరగా ఇవ్వాలని అటవీ అధికా రులకు జాతీయ గ్రామీణ రహదారుల అభివృద్ధి సంయుక్త సెక్రటరీ అల్కా ఉపాధ్యాయ ఆదేశించారు. శుక్రవారం నోవాటెల్ హెూటల్ నందు పిఎంజిఎస్‌వై కింద చేపడుతున్న ఫేజ్-1, ఫేజ్-2 పనులపై రాష్ట్ర స్థాయి పంచాయితీరాజ్ ఎస్ఇ లతోను, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల కలక్టర్లు, తరువాయి 2లో










# ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు



మాట్లాడుతున్న విక్రమ్

నాతవరం : భారతీయ జనతా పార్టీ 38వ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా నాతవరం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.విక్రమ్ మాట్లాడుతూ మొదటిగా జన సంఘంగా పార్టీ వ్యవస్థాపకులు దీనదయాల్ ఉపాధ్యాయ, శ్యాంప్రసాద్‌ముఖర్జీ స్థాపించి కాంగ్రెస్ పార్టీకి ధీటుగా 1970లో జనతా పార్టీగా ఆవిర్భవించి 1980లో బిజెపిగా ఆవిర్భవించి అంచెలంచెలుగా ఎదుగుతూ దేశంలో బిజెపి 13 నెలల 13 రోజులు 5 సంవత్సరాల దేశ ప్రధానిగా ఎన్నికైన ఘనత బిజెపికి దక్కిందన్నారు. 2019 ఎన్నికల్లో తెలుగు రాష్ట్రాలలో సంస్థాగతంగా ఎదగడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరక నర్సింహమూర్తి, సత్యనారాయణ, కరక చంద్ర శేఖర్ ఉన్నారు.

## శ్రీక్షేత్రమ్‌లో పంచామృతాభిషేకాలు

విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో గల అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధాన్యలక్ష్మికి పంచామృతాభిషేకాలు గావించారు. శుక్రవారం ఉదయం దేవాలయం ప్రధాన అర్చకులు అంపోలు లక్ష్మీనరసింహాచార్యులు, చామర్తి రమేష్‌ల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ ధనలక్ష్మీదేవికి స్నపనము, అర్చన, పంచామృతాభిషేకాలు గావించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్త దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు, ప్రకాష్, సతీష్, భక్తులు పాల్గొన్నారు.

## రావికమతంలో
# సిసి కెమెరాలు ఏర్పాటు

రావికమతం : రావికమతంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో ఇటీవల దొంగతనాల ఎక్కువ కావడంతో వాటి నియంత్రణకు పోలీసులు సిసి కెమెరాలు ఏర్పాటుకు నిర్ణయించారు. ఈ మేరకు స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద రెండు, పోలీస్‌స్టేషన్ వద్ద రెండు కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ రహదారిలో రాకపోకలను ఎప్పటికప్పుడు స్టేషన్‌లో అమర్చిన కేంద్రానికి సమాచారం అందించే విధంగా కెమెరాలు ఏర్పాటు చేశారు. అలాగే నేరస్తులను గుర్తించడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ఉపయోగపడేలా వీటిని ఉపయోగించనున్నారు. సర్కిల్ పరిధి కొత్తకోటలో ఇప్పటికే సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతో ఇక్కడ ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు పలు నేరాలను అరికట్టగలిగారు. ఈ నేపథ్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు కొత్తకోట సిఐ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో రావికమతం ఎస్సై బి.రామకృష్ణ వీటిని ఏర్పాటు చేస్తున్నారు.

## విరివిగా పుచ్చకాయల అమ్మకాలు

రోలుగుంట : చలువ పుచ్చకాయలకు గిరాకీ ఏర్పడింది. రోజు రోజుకు ఎండల తీవ్రత పెరుగుతుంది. దీంతో చలువ పుచ్చ కాయలకు, కొబ్బరి బండాలకు గిరాకీ పెరిగింది. వేసవిలో పండ్ల రసాయలు, రసాయనాలుతో తయారు చేసిన శీతల పానీ యాలు అందుబాటులో ఉన్నా ఆరోగ్యపరంగా కొబ్బరిబండాలు, చలువ పుచ్చకాయలే మేలని వినియోగదారులు భావిస్తున్నారు.

# ప్రత్యేక హోదాకోసం టిడిపి బైక్ ర్యాలీ



విజయనగరం : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, రాష్ట్ర విభజన హామీలు అన్ని నెరవేర్చాలని పార్లమెంట్‌లో తెలుగుదేశం ఎంపీలు చేస్తున్న పోరాటానికి మద్దతుగా శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శోభాస్వాతిరాణి మాట్లాడుతూ విభజన హామీలు సాధన ధర్మ పోరాటానికి రాష్ట్రప్రజలంతా చేయిచేయీ కలపాలని పిలుపునిచ్చారు. విభజన హామీలు అమలు చేయడంలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రధాని మోదీ మోసం చేసారని ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలకోసం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ సభ్యులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా బైక్ ర్యాలీని నిర్వహిస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు మాట్లాడుతూ తాము ఓటుబ్యాంకు రాజకీయాలు చేయడం లేదని, కేవలం రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజల అభీష్టం మేరకు ఉద్యమం చేస్తున్నామన్నారు. ప్రక్క రాష్ట్రాలతో సమానంగా ఎదగాలంటే హోదా ఒక్కటే పరిష్కార మార్గమన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు మాట్లాడుతూ విభజన చట్టంలో హామీలను అమలు చేసేవరకు కేంద్ర ప్రభుత్వంపై తెలుగుదేశం పార్టీ పోరాటం కొనసాగుతుందన్నారు. ఐదు కోట్ల ఆంధ్రులను మోసం చేసే ఏ పార్టీకైనా గతంలో కాంగ్రెస్ పార్టీకి పట్టిన గతే పడుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మీసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏపీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న పోరాటానికి టిడిపి శ్రేణులతో పాటు ప్రజల మద్దతు కూడా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కుప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఎస్ఎన్ఎం రాజు, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బొద్దుల నర్సింగరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు డా.వి.ఎస్.ప్రసాద్, జడ్పీటీసీ తుంపల్లి రమణ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు ముద్దాడ చంద్రశేఖర్, మైలపల్లి పైడిరాజు, ఎస్.కె.ఎం.భాషా, తెలుగు యువత గొలగాన సురేంద్ర, పోల్నేటి మహేష్, పాగిరి పైడిరాజు, తోలాపి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి వసతిగృహాల్లో ఆకలికేకలు



విజయనగరం : పేద విద్యార్థుల ఆకలి తీర్చాల్సిన వసతి గృహాలే వారి పాలిట శాపాలుగా మారుతున్నాయని జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు బాలియోగేంద్ర ఆరోపించారు. ప్రమాణాలు గాలికి వదిలిపెట్టి వండటం వల్లే విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం బిసి హాస్టల్స్‌కి సన్నబియ్యం అందిస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం నాణ్యత లేని బియ్యాన్ని అందించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బిసి వసతిగృహాలకు నాణ్యమైన భోజన వసతిని అందించాలని డిమాండ్ చేశారు. రానున్న ఎండాకాలంలో బిసి విద్యార్థులకు తగిన నీటి సదుపాయం కల్పించాలని, బిసి వసతి గృహాలను ఆదునీకరించాలని ఆయన కోరారు.

జిల్లాలో సుమారు 58 బిసి వసతిగృహాలకు నాణ్యమైన బియ్యం, త్రాగునీరు అందించాలని కోరారు. దీనిపై వెంటనే ప్రభుత్వం స్పందించకుంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిసి సంఘాల ఆగ్రహాన్ని చవిచూడక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిసి విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి పృధ్వీ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామల్లో రోడ్లకు
# రూ.2.45 కోట్లు మంజూరు

గొలుగొండ : గిరిజన గ్రామాలకు తారురోడ్లు ఏర్పాటు నిమిత్తం రూ.2.45కోట్లు మంజూరైనట్టు నర్సీపట్నం మార్కెట్ కమటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మంత్రి అయ్యన్నపాత్రుడు కృషి మేరకు ఈ నిధులు వచ్చినట్లు చెప్పారు.

వీటితో కసిమి నుంచి దోనిపాలెం గ్రామాలకు రూ.60లక్షలు, సుద్దలపాలెం గ్రామంలో రూ.30లక్షలు, రేఖపల్లి నుంచి కె.మల్లవరంకు రూ.45లక్షలు, దారపాలెం నుంచి చంద్రయ్య పాలెంకు రూ.30లక్షలు, జిల్లేడపూడి నుంచి కేడిపేట రోడ్డుకు రూ.80లక్షలు ఖర్చు చేయనున్నారన్నారు. ఈ నెలాఖరు లోగా రోడ్లు నిర్మాణ పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు వివరించారు.

## గ్రంధాలను జాతి సంపదగా గుర్తించాలి



విజయనగరం : సంస్కృతి, సాంప్రదా యాలను భావిత రాలకు అందించే గ్రంధాలను జాతి సంపదగా గుర్తించి పరిరక్షించుకోవాలని ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి సూచించారు. ఇంటింటి గ్రంధాలయం కార్యక్రమంలో భాగంగా పట్టణానికి చెందిన సాగి శివసీతారామరాజు కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు నాలుగెస్సుల రాజు శుక్రవారం కోలగట్లకు ఆయన నివాసం వద్ద సుమారు 2వేల రూపాయల విలువైన వివిధ రకాల పుస్తకాలను ఉచితంగా అందించారు. ఈ పుస్తకాలను స్వీకరించిన ఎమ్మెల్సీ కోలగట్ల మాట్లాడుతూ ఇంటింటి గ్రంధాలయం కార్యక్రమం ఎంతో ఉత్కృష్టమైనదని పేర్కొన్నారు. ప్రతీ ఇంటికీ గ్రంధాలయ ఆవశ్యకతను తెలిజేసే ఈ కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందిస్తా మన్నారు. నాలుగెస్సుల రాజు మాట్లాడుతూ తనకు పండగలకు, శుభకార్యాలకు ఆహ్వానించిన వారికి బహుమతులుగా విలువైన పుస్తకాలనే అందిస్తున్నామని తెలిపారు. ఇంటింటి గ్రంధాలయం పథకం ద్వారా ఇప్పటి వరకూ సుమారు 35 మందికి ఒక్కొక్కరికి 2వేల రూపాయల విలువ గల పుస్తకాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాపీఠం సభ్యులు టిఎస్ఎన్ రాజు, ఎంఎస్ఆర్ రాజు, కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 4వ రోజుకు చేరిన కాంగ్రెస్‌పార్టీ నిరాహార దీక్షలు




విజయనగరం : రాష్ట్రానికి ప్రత్యేక హోదా, నాటి ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ హాఆమీలు, 2014 విభజన చట్టం అమలుకు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సత్యమేవ జయతే 4వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యడ్ల ఆదిరాజు మాట్లాడుతూ ఆనాటి ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్, కాంగ్రెస్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తూ మార్చి1, 2014న క్యాబినెట్ తీర్మానం చేసి ప్లానింగ్ కమిషన్‌కు పంపడం జరిగిందన్నారు. ఈ తీర్మానం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనవలన నష్టం కలుగకుండా ఉండేందుకు ఐదు లక్షల కోట్ల రాయితీలతో కూడిన ఆదీక్రుత నిధి, పన్నురాయితీలు ఐఐటిలు, ఐఐఎంలు, ఎఐఎంఎస్, రైల్వేజోన్, కడప ఉక్కు పరిశ్రమ వంటి అంశాలను 2014 ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో పెట్టడం జరిగిందన్నారు. కాని ఈ అంశాలను అమలు చేయడంలో బిజెపి, టిడిపి పార్టీలు పూర్తిగా వైఫల్యం చెందడం జరిగిందన్నారు. 2016 సెప్టెంబర్ 8న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హోదా కంటే ప్యాకేజీ గొప్పదని చెప్పి ఇప్పుడు మాట తప్పడం దారుణమన్నారు. 2019 కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రాగానే ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ పెట్టే మొదటి సంతకం ఆంధ్రప్రదేశ్‌కు హోదా అనే అంశమేనని గుర్తు చేశారు. ఈ రిలే నిరాహార దీక్షల్లో సాలూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె.చంద్రశేఖర్, ఎస్.బంగారయ్య, ఎం.వెంకట రమణ, ఎ.అప్పారావు, కె.శ్రీనివాసరావు, కృష్ణమూర్తినా యుడు, కె.మోహన్‌రావు, డోల శ్రీనివాసరావు, బి.భానుమూర్తి, ఖలీల్, ఎస్.శ్రీనివాసరావు, ఎ.మధు తదితరులు పాల్గొన్నారు.

### మొదటి పేజీ తరువాయి

## తెదేపా సైకిల్ ర్యాలీ

రూ.5లక్షల విరాళాన్ని చెక్కు రూపంలో చంద్రబాబుకు అందజేశారు. ఆ మహిళను అభినందించిన చంద్రబాబు రాజధాని నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై చేస్తున్న పోరాటంలో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. పార్లమెంటులో తెదేపా ఎంపీలు వీరోచిత పోరాటం చేస్తున్నారన్నారు. ఎంపీల మానవహారానికి వైకాపా ఎంపీల గైర్హాజరు కావడం మ్యాచ్ ఫిక్సింగ్‌కు మరో రుజువని ఆరోపించారు. పార్లమెంటు చివరిరోజు ఎంపీలు పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను బలహీన పరచాలని కేంద్రం యోచిస్తోందని.. అది ఎప్పటికీ సాధ్యం కాదన్నారు. తెలుగువారితో పెట్టుకుంటే ఎవరికైనా పరాభవం తప్పదని.. ఆనాడు ఎన్టీఆర్‌ను గద్దె దించాలని ప్రయత్నించిన ఇందిరాగాంధీ పరిస్థితి ఏమైందో అందరికీ తెలుసన్నారు. విభజన ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు తీవ్రనష్టం కలిగించిన కాంగ్రెస్ పార్టీ నేడు రాష్ట్రంలో తుడుచుపెట్టుకుపోయిందన్నారు. అందుకే మోదీకి చెబుతున్నా.. ఆంధ్రులతో పెట్టుకుంటే మీకూ అదే పరిస్థితి వస్తుంది అని చంద్రబాబు అన్నారు.

## రాజీనామాలతో వైకాపా

ఉండి పోరాడవచ్చు కదా అని సలహా ఇచ్చారు. తమ రాజీనామా పత్రాలు ఆమోదించాలని వైకాపా ఎంపీలు స్పీకర్‌ను కోరారు. తదనంతరం వైకాపా ఎంపీలు ఏపీ భవన్‌లో దీక్షలో కూర్చోనున్నట్లు సమాచారం.

## జనసేన పాదయాత్ర

పూలమాల వేసి నివాళులు అర్పించారు. బెంజ్‌సర్కిల్ వద్ద ప్రారంభమైన ఈ పాదయాత్ర రామవరప్పాడు కూడలి వరకూ సాగింది. వేలాదిమంది కార్యకర్తలు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. భారీగా తరలివచ్చిన పవన్ అభిమానులతో బెంజిసర్కిల్ వద్ద సందడి వాతావరణం కనిపించింది. ఒకదశలో వాహనం దిగి పాదయాత్ర ప్రారంభించేందుకు పవన్ ఇబ్బందిపడాల్సి వచ్చింది. చివరకు పోలీసుల సాయంతో వాహనం దిగిన పాదయాత్ర మొదలుపెట్టారు. జనసేన శ్రేణులు, వామపక్షాల కార్యకర్తలు ఉత్సాహంగా పవన్ వెంట కదిలారు. పాదయాత్రకు తరలివచ్చిన జనంతో చెన్నై-కోల్‌కతా జాతీయరహదారి కోలాహలంగా మారింది.

## వైకాపా ఎంపీల రాజీనామా..

ఏపీ భవన్‌కు బయలుదేరారు. కాసేపట్లో ఏపీ భవన్‌లో ఆమరణ నిరాహార దీక్షకు కూర్చోనున్నారు. ఇదిలా ఉంటే, తమ పార్టీ ఎంపీలు స్పీకర్‌కు రాజీనామా లేఖలను సమర్పిస్తున్నట్లు వైసీపీ అధినేత, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు. మేం ఏది చెప్పామో అదే చేశాం. వైఎస్ఆర్‌సీపీ ఎంపీలు ఈరోజు వారి రాజీనామాలు సమర్పిస్తున్నారు. టీడీపీ ఎంపీల చేత కూడా రాజీనామాలు చేయించాలని నేను చంద్రబాబుకు ఛాలెంజ్ విసురుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న రాష్ట్ర ప్రజలకు మద్దతుగా నిలబడాలి అని జగన్ ట్వీట్ చేశారు. కాగా, కేంద్ర ప్రభుత్వంపై తెలుగుదేశం పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెట్టిన అవిశ్వాస తీర్మానాలపై చర్చ లేకుండానే లోక్‌సభ నిరవధిక వాయిదా పడింది. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం అన్యాయం చేస్తుందని నిరసిస్తూ కిందటి నెలలో లోక్‌సభ జనరల్ సెక్రటరీకి టీడీపీ, వైసీపీ అవిశ్వాస నోటీసులు ఇచ్చాయి. అప్పటి నుంచి రెండు వారాలకు పైగా లోక్‌సభ సమావేశాలు జరిగినప్పటికీ అన్నాడీఎంకే ఎంపీల ఆందోళనల కారణంగా వాయిదాలు పర్వం కొనసాగింది. దీంతో అవిశ్వాసంపై చర్చ జరగలేదు. పార్లమెంట్ సమావేశాల ఆఖరి రోజు శుక్రవారం కూడా ఇదే పరిస్థితి పునరావృతం అయ్యింది. దీంతో ముందుగా ప్రకటించినట్లుగానే వైసీపీ ఎంపీలు తమ పదవులకు రాజీనామాలు చేశారు.

## పిఎంజిఎస్‌వై రహదారులకు అటవీ క్లియరెన్స్ త్వరగా ఇవ్వాలి

ఎస్‌పిలు, అటవీ శాఖ అదికారులు ఫేజ్-1 నందు 80 పనులకు గాను 371 కి.మీ.ల రహదారులను మంజూరు చేయడం జరిగిందని, ఈ పనులు అనేకం పెండింగ్‌లో ఉండడంతో కారణాలపై ఆరా తీశారు. అటవీ క్లియరెన్స్ లేక అనేక పనులు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అటవీ క్లియరెన్స్ కావాల్సిన 116 పనులు పెండింగ్‌లో వున్నాయని, వీటిలో విశాఖపట్నంలో 93, విజయనగరంలో 5, తూర్పు గోదావరిలో 12, శ్రీకాకుళంలో 6 చొప్పున పెండింగ్‌లో వున్నాయని, ఈ పనులను క్లియరెన్స్ ఇచ్చి త్వరగా ప్రారంభించాలని సూచించారు. అటవీ అధికారులకు పంచాయతీరాజ్ ఇంజనీర్లను జతచేసి బృందాలుగా ఏర్పాటు చేస్తామని, క్లియరెన్స్ ఇచ్చి,పనులకు 2019 మార్చి 31లోగా టెండర్లు పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. పని దినాలను తగ్గించడానికి అవసరమైన చోట టెక్నాలజీని, మెషినరీను వినియోగించాలని అందుకోసం కాంట్రాక్టర్లతో మాట్లాడుకోవాలని అన్నారు. ఎక్కువ కాలం పెండింగ్‌లో వుండి ఇంకనూ ప్రారంభం కాని పనులను రద్దు చేసి, కొత్త వాటికి ప్రతిపాదనలను పంపాలన్నారు.

### *పిఎంజిఎస్‌వై-3 క్రింద ప్రతీ గ్రామానికి రోడ్ కనెక్టివిటీ*

పిఎంజిఎస్‌వై-3వ దశ కింద దేశంలో 1 లక్ష కిలో మీటర్ల రహదారుల పనులకు 2018 ఆగస్టు నుండి శ్రీకారం చుట్టామని అన్నారు. ఈ దశ కింద రహదారలను విస్తరించడం, మేజర్ లింక్ రోడ్లను అభివృద్ధి చేయడంతో పాటు గ్రామీణ రహదారులను అభివృద్ధి చేసేందుకు డెడికేటెడ్ మెయింటెనెన్స్ ప్రోగ్రాం కింద చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందుకోసం జిల్లా యూనిట్‌గా రోడ్ మ్యాప్‌ను తయారు చేయాలని మే 15లోగా కన్సాలిడేటెడ్ కాంప్రెహెన్సివ్ ప్రయారిటీ లిస్ట్‌ను తయారు చేయాలని అన్నారు. జిల్లాల నుండి తయారైన ఈ జాబితాకు మే 25లోగ రాష్ట్రస్థాయి కమిటీ ఆమోదం తెలపాలని, జూన్ 30 నాటికల్లా డిపిఆర్‌లు తయారు కావాలని అన్నారు. ఈ 3వ దశ కింద ప్రతీ గ్రామానికీ రోడ్ కనెక్టివిటీ వుండాలన్నదే ధ్యేయమని, అందుకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని అన్నారు.

పంచాయితీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి డా.కె.ఎస్. జవహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర గ్రామీణ రహదారుల అభివృద్ధి సంస్థష పంచాయితీరాజ్ శాఖ నోడల్ ఏజెన్సీగా పని చేయాలని, పిఎంజిఎస్‌వై పనులకు చత్తిస్‌ఘర్ మోడల్ అనుసరణీయంగా కాదా పరిశీలించాలని అన్నారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో రహదారుల కోసం పోలీసు అధికారుల సహకారం తీసుకుని సకాలంలో పూర్తయ్యేలా చూడాలని, ఓడిఎఫ్‌కు పని చేసినట్లుగా పని చేయించాలని కలక్టర్ ప్రవీణ్ కుమార్‌కు సూచించారు. పనుల వారీగా సమీక్షిస్తూ ఎక్కడెక్కడ ఎలాంటి సమస్యలున్నాయి, ఎన్ని కిలో మీటర్లు పెండింగ్‌లో వున్నదీ వివరాలను తెలియజేసే, పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.

జిల్లా కలక్టర్ ప్రవీణ్ కుమార్ వివరిస్తూ జిల్లాలో పిఎంజిఎస్‌వై కింద 53 రహదారులు పెండింగ్‌లో వున్నాయని, 10 పనులకు అటవీ క్లియరెన్స్ కావాలని, 10 పనులు పూర్తయినాయని, 33 పనులు మూడు, నాలుగు నెలల్లో పూర్తి చేస్తామని అన్నారు. అందుకోసం పంచాయతీరాజ్, పోలీసు, అటవీ అధికారులతో పలు మార్లు సమావేశాలు చేశామని అన్నారు.

ఈ సమావేశంలో ఎన్ఆర్ఆర్‌డి టెక్నికల్ డైరెక్టర్ పటేరియా, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుల విశ్రాంత డిజిపి దుర్గా ప్రసాద్, విజయనగరం, తూర్పు గోదావరి జిల్లా కలక్టర్లు వివేక్ యాదవ్, కార్తికేయ మిశ్రా, విశాఖపట్నం ఎస్‌పి రాహుల్ దేవ్ శర్మ, సిపిఎఫ్ రాహుల్ పాండే, ఎపిఓ రవి పట్టం శెట్టి, అటవీ శాఖాదికారులు, పోలీసు అధికారులు, 13 జిల్లాల పంచాయతీరాజ్ ఎస్ఐలు హాజరైనారు.

# ముగిసిన సమావేశాలు



దిల్లీ: విపక్షాల ఆందోళన మధ్య లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడింది. కావేరీ యాజమాన్య బోర్డు ఏర్పాటు చేయాలంటూ అన్నాడీఎంకే సభ్యులు ఆందోళన చేపట్టారు. స్పీకర్ పోడియాన్ని చుట్టుముట్టి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. సమావేశాలు శుక్రవారమే చివరి రోజు కావడంతో సభ్యులు సయంమనంతో ఉండి సభా నిర్వహణకు సహకరించాలని స్పీకర్ సుమిత్రా మహాజన్ కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలంటూ తెదేపా సభ్యులు సైతం ఆందోళన చేపట్టడంతో సభలో గందరగోళం నెలకొంది. ఆ సమయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ సభలోనే ఉన్నారు. ఈ సమావేశాలు జరిగిన తీరుపై స్పీకర్ వివరించి.. వెంటనే సభను నిరవధికంగా వాయిదా వేశారు ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం అన్యాయం చేస్తోందని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ, వైకాపా ఇచ్చిన అవిశ్వాస తీర్మానాలపై చివరి రోజు కూడా చర్చ జరగలేదు. అవిశ్వాసంపై కనీసం చివరి రోజైనా చర్చ జరిగితే తమ గళాన్ని చాటిచెప్పచ్చని ఆశించిన ఏపీ ఎంపీ ఈ చర్యతో తీవ్ర నిరాశ ఎదురైంది.

# ఏపీకి ప్రత్యేక హోదా కోసం తెదేపా బైక్‌ర్యాలీ



గాజువాక: రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను తక్షణమే అమలు చేయాలని, ఏపీకి ప్రత్యేక హెూదాను ప్రకటించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ పారిశ్రామిక ప్రాంత తెదేపా శ్రేణులు శుక్రవారం బైక్ ర్యాలీని నిర్వహించారు. ఏపీ కి ప్రత్యేక హెూదా కావాలని తెదేపా ఎంపీలు చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఈ ర్యాలీని నిర్వహించారు. పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం పోలీస్ స్టేషన్ నుంచి త్రినాధపురం, దుర్గానగర్, జనతాకాలనీ, ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీ మీదుగా జింక్ హనుమాన్ గుడి కాకరలోవ, క్రాంతినగర్, ఎకెసి కాలనీ వరకు బారీ ఎత్తున ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా 49వ వార్డు తెదేపా ఉపాధ్యక్షుడు మజ్జిమాలి నాయుడు మాట్లాడుతూ పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే గణబాబు ఆదేశాల మేరకు ఈ ర్యాలీని నిర్వహించినట్లు తెలిపారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఏపీకి ప్రత్యేక హెూదా కల్పిస్తామని తెదేపాను నమ్మించి చివరకు మోసం చేసిందని, ఇది ఏపీకి భాజపా చేసిన అత్యంత హేయమైన చర్య అని ధ్వజమెత్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో భాజపా చేతులు కలిపి, చివరకు నరేంద్ర మోది, అమిత్‌షాలు మోసం చేశారని విమర్శించారు. కేవలం రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీ అయిన వైకాపాను చూసుకొని కేంద్రంలోని భాజపా ప్రభుత్వం తెదేపాను మోసం చేసిందని, దీన్ని ఏపీ ప్రజలు అంగీకరించరని, త్వరలోనే వైకాపాకు, భాజపాకు బుద్ధి చెబుతారని జోశ్యం చెప్పారు. ప్రత్యేక హెూదా వచ్చేవరకు పోరాటం ఆగదని అన్నారు. దీనికి ఏపీ ప్రజలు మద్దతు పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షుడు మజ్జి సోమేష్, నాయకులు జోజిబాబు, ఆది, జయశంకర్, కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



విజయవాడః శుక్రవారం ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ పి.వి.ఎన్. మాధవ్ మరియు ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మరియు రవీందర్ రాజు, కార్యకర్తలు విజయవాడలో రాష్ట్ర పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ 39వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పార్టీ ఆవిర్భావం గురించి ఎమ్మెల్సీ మాధవ్ నాయకులతో మరియు కార్యకర్తలతో ప్రసంగించారు.

# ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు

## 37వ వార్డు టీడీపీ అధ్యక్షుడు గంకల అప్పారావు



కంచరపాలెంః ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అంటూ తెలుగుదేశం నినాదాన్ని అనుసరిస్తూ ప్రత్యేక హెూదా సాధించే వరకూ తెలుగుదేశం అలుపెరుగని పోరాటం చేస్తుందని, హెూదా సాధించి తీరుతామని పేర్కొంటూ 37వ వార్డు టీడీపీ అధ్యక్షుడు గంకల అప్పారావు ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం 37వ వార్డు టీడీపీ కార్యాలయం వద్ద ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న హెూదా హక్కు పోరాటానికి మనమంతా మద్దతు పలకాలని కోరారు. ఉదయం 11 గంటలకు బైక్ ర్యాలీ ప్రారంభించి ఇందిరానగర్-3 తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి మొదలై ఇందిరానగర్-4 , 5 , పెద్దకూతురు, అరుంధతి నగర్ , కప్పరాడ-1 , 2 జగజీవన్ నగర్ , రాంజి ఎసేట్ ,బాపూజీనగర్ ,జైభారత్ నగర్ ,ఇందిరానగర్-1 చివరగా ఇందిరానగర్ -3 తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ముగిసింది . ఈ ర్యాలీలో వార్డు అధ్యక్షుడు గంకల అప్పారావుతో పార్టీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ పతాకావిష్కరణ



కంచరపాలెంః 37 వ వార్డులో శుక్రవారంఅరుంధతినగర్‌లో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో బాగంగా వార్డు భారతీయ జనత పార్టీ సీనియర్ నాయకుడు బంగారు కృష్ణ సమక్షంలో పార్టీ పతాకం ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ 37వ వార్డు బా.జ.పా అధ్యక్షుడు కొరిబిల్లి విజయ్, జనరల్ సెక్రటరీ సమ్మంగి, అనిల్ సీతామహలక్ష్మి, యూత్ ప్రెసిడెంటు డోప్ప శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఆమరణ నిరాహారదీక్షలకు సంఘీభావం

ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త సనపల చంద్రమౌళి

మాధవధార : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా, ప్రత్యేక ప్యాకేజి కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపిలు రాజీనామాలు చేసి ఢిల్లోలో జరుగుతున్న అమరణ నిరహర దీక్షలకు ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త సనపల చంద్రమౌళి శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రాష్ట్రం, ప్రత్యేక హెూదా కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా కల్పించడం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభించడంతో పాటు, విద్యరంగానికి పెద్ద పీఠ వేస్తుందని అన్నారు. అదేవిదంగా విశాఖకు రైల్వేజోన్ కేటాయించాలని డిమాండ్ చేశారు.

# విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి విస్తృత ప్రణాళికలు అమలు చేయాలి

## ఎయు రెక్టార్ ఆచార్య కె.గాయత్రీదేవి




అంధ్రవిశ్వవిద్యాలయం : విభిన్నప్రతిభావంతుల సంక్షేమానికి విస్తృత ప్రణాళికలు అమలుచేయాలని ఆంధ్రాయూనివర్సిటీ రెక్టార్ ఆచార్య కె.గాయత్రీదేవి పేర్కొన్నారు. ఎయులోని ఐఏఎస్ఇ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు విభిన్న ప్రతిభావంతుల చట్టం-2016పై నిర్వహిస్తున్న జాతీయ సదస్సుకు రెక్టార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పెట్టిన చట్టాలను మరింత సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. సమాజంలో అందరితోపాటు విభిన్న ప్రతిభావంతులను కూడా భాగస్వాములను చేసివారి సాధికారితకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలన్నారు. ఇటీవల కాలంలో విభిన్న ప్రతిభావంతులుక్రీడా రంగంలో అద్భుత ప్రతిభ కనబరచడం వారి అంకిత భావానికి నిదర్శనం అన్నారు. నిప్‌మెడ్ రిహాబిలిటేషన్ ఆఫీసర్ ఆచార్య రాజేష్ రామచంద్రన్ (చెన్నై ) కీలకోపన్యాసం చేస్తూ దేశ వ్యాప్తంగా తమ సంస్థద్వారా ఏడాదికి 12వేల మంది నిపుణులైన ఆర్‌సిఐ శిక్షకులను తయారు చేస్తున్నట్టు చెప్పారు. దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలతో తమ సంస్థ ప్రత్యేక అవగాహనా ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకుందని, దీనిలో ఆంధ్రాయూనివర్సిటీ కూడా ఉందని ఎంతోగర్వంగా చెప్పొచ్చన్నారు. తమ సంస్థ ద్వారా మానవవనరులను మెరుగుపరిచి విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి సహాయం చేసే విధంగా తయారు చేస్తామని చెప్పారు. నిప్‌మెడ్ డిప్యూటీ రిజిస్ట్రార్ శంకర్ నారాయణ్ గౌరవ అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ఆర్‌సిఐ ఆద్వర్యంలో తమ సంస్థ ద్వారా విభిన్న ప్రతిభావంతులకు ఉపయోగపడే అనేక కోర్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు. వీరిని కూడా ఆర్థిక ప్రతిభావంతులుగా తయారు చేయడమే తమ సంస్థ ఉద్దేశం అన్నారు. విద్యావిభాగం డీన్ ఆచార్య ఎన్.వెంకటరావు గౌరవ అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యావిధానంలో సమూల ప్రక్షాళన రావాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు సామాజికి బాధ్యత ఎంతో అవసరం అని పేర్కొన్నారు. ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్ ఆర్.రంగనాథన్ రచించిన హేండ్‌బుక్ ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్ పుస్తకాన్ని రెక్టార్ ఆచార్య గాయత్రీదేవి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆచార్య రంగనాథన్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరిన్ని కఠిన నిర్ణయాలుతీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సదస్సులో రాష్ట్రం నలుమూలలనుంచి సుమారు 100 మంది ప్రతినిధులు పాల్గొని రెండురోజుల పాటు ప్రత్యేక శిక్షణ పొందుతారన్నారు. ఆంధ్రాయూనివర్సిటీ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి విశేష కృషిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆచార్య బి.వాసుదేవరావు, ఆచార్య కెపి.సుబ్బారావు, డాక్టర్‌టి.షారోన్‌రాజు, డాక్టర్ ఎం.మదన్‌మోహన్, ఆచార్యులు, ప్రతినిధులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రముఖ శాస్త్రవేత్తలకు గీతం సన్మానం



సాగర్‌నగర్ : దేశంలో ప్రముఖ విశ్వవిద్యాలయాలలో ఎమిరిటస్ ప్రొఫెసర్‌లు, దేశం గర్వించ తగ్గ శాస్త్రవేత్తలుగా ఎదిగిన డాక్టర్ ఎన్.జనార్ధనరాజు, డాక్టర్ జ.రామకృష్ణ నాయుడులను శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సన్మానించారు.న్యూఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రు విశ్వవిద్యాలయం పర్యావరణ శాస్త్రవిభాగంలో సీనియర్ ప్రొఫెసర్‌గా వ్యవహరిస్తున్న డాక్టర్ ఎన్.జనార్ధాన్ రాజు, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎమిరిటస్ ప్రొఫెసర్‌గా వ్యవహరిస్తున్న జ.రామకృష్ణ నాయుడు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్న సందర్శించారు.పర్యావరణ శాస్త్రంలో చేయితగ్గ పరిశోధనలను వారి సూచిచారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలను యుజిసి వ్యవహారాల డైరక్టర్ ప్రొఫెసర్ సి.హెచ్. రామకృష్ణ సన్మానించారు.కార్యక్రమంలో గీతం పర్యావరణ శాస్త్రవిభాగం ఆదిపతి వై.వి.ఎస్.ఎ.ఎన్.మారుతి, సీనియర్ ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

# ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేకహోదా కోసం బైక్ ర్యాలీ



భీమునిపట్నం : భీమిలి డివిజన్ టి.డి.పి.పార్టీ ఆద్వర్యంలో మంత్రి గంటా క్యాంపు కార్యా లయం నుండి భీమిలి పురవీదుల్లో డివిజన్ అధ్యక్షులు గంట నూకరాజు ఆద్వర్యం లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గంటా ప్రతినిధి చిక్కాల విజయబాబు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం లో ఉన్న బీ.జె.పి. ప్రభుత్వం మన రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని విభజన చట్టం లో ఉన్న హామీలను నేర వెచ్చకుండా ఆంధ్రప్రదేశ్ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు.ఇలాంటి మోడి ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెపుతారని అన్నారు. ఈ కార్యక్రమం లో గాడు సన్యాసి నాయుడు, కాసరపు నాగరాజు, కనకల. అప్పలనాయుడు, మారోజు సంజీవ్, కె.జోగారావు, అప్పికొండ నూక రాజు,బొండా నరసింహమూర్తి, పి.యోగి, గిడుతూరి. శ్రీనివాసరావు, చురకల రమణ, వి.కోదండ, తదితరులు పాల్గొన్నారు. అలాగే తగరపు వలసలో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా కోసం శుక్రవారం స్థానిక టీడీపీ అధ్యక్షులు కొప్పలరమేష్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేక హోదా ఆంద్రుల హక్కు అనే నినాదాలతో ఈ బైక్ ర్యాలీ స్థానిక టిడిపి కార్యలయం నుంచి బయలుదేరి హైవే మీదుగా జంక్షన్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకూ మరల అక్కడ ప్రారంభించి టీడీపీ కార్యాలయం వరకూ నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పలరమేష్ మాట్లాడుతూ ప్రత్యేక హోదా ఆంధ్రులహక్కు ప్రత్యేక హోదా కోసం ప్రతీఒకరూ పోరాటం చేయాలని అన్నారు. ఇంక ఈ ర్యాలీ లో ఎస్ సి సెల్ అధ్యక్షుడు రవ్వవెంకటరావు, టిడిపి నాయకులు కొప్పలకృష్ణ, చిలకా నర్సింగరావు, కోసూరి రాంబాబు, తమ్మిన సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి వైసీపీ నిరాహార దీక్ష

## - ఎంపీ రాజీనామాకు మద్ధతుగా నిరసనలు - పార్టీ నగర అధ్యక్షుడు మళ్ళ విజయ్‌ప్రసాద్



విశాఖపట్నం : ఎంపీ రాజీనామాకు మద్ధతుగా ఈ నె 7వ తేదీ నుంచి నియోజకవర్గ కేంద్రాల్లో నిరవధిక నిరాహార దీక్షు చేపడుతామని వైసీపీ నగర అధ్యక్షుడు మళ్ళ విజయప్రసాద్ తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కేటాయించాని కోరుతూ విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని గోపాపట్నం పెట్రోల్ బంక్ నుంచి ఎన్ఏడీ కూడలి వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన మళ్ళ విజయ్‌ప్రసాద్ మాట్లాడుతూ సభ నిరవధికంగా వాయిదా పడుతుండటంతో ప్రత్యేక హోదా సాధన కోసం తమ పార్టీకి చెందిన ఎంపీ లోక్‌సభలో రాజీనామా చేశారన్నారు. ఆంధ్రు ఆస్థి అయిన ఢల్లీలోని ఏపీ భవన్‌లో నిరవధిక నిరాహార దీక్షను చేపట్టారని తెలిపారు. వారికి సంఘీభావంగా పాదయాత్రను చేపట్టి, రహదారును దిగ్భందం చేశామన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు దమ్ముంటే టీడీపీ ఎంపీతో రాజీనామా చేయించాల న్నారు. చంద్రబాబు తన నాటకాను కట్టిపెట్టి రాష్ట్ర సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పోరాటం చేయాలన్నారు. బీజేపీ పార్టీ ఇలా వ్యవహరించడానికి టీడీపీ విధానాలే కారణం అని అన్నారు. చంద్రబాబు ద్వంద వైఖరి వహిస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు. లాలూచీ పడుతూ రాష్ట్ర ప్రజను మోసం చేస్తున్నారన్నారు. మొదటి నుంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం పోరాడుతున్నది వైసీపీ అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి రాష్ట్ర ప్రజు తమ ఓటుతో గుణపాఠం చెపుతారన్నారు. కేంద్రం ఆడుతున్న నాటకాలకు చెక్ పెట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు

ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ వార్డు అధ్యక్షు దొడ్డి కిరణ్, గొర్లె అప్పస్వామినాయుడు, జియ్యాని శ్రీధర్, చుక్క ప్రసాద్ రెడ్డి, ఆళ్ల పైడిరాజు, బాకి శ్యాం కుమార్ రెడ్డి, శ్రీదేవి వర్మ, కొరిబిల్లి ఊర్వశి, తదితయి పాల్గొన్నారు.

# వామపక్షాల ఆద్వర్యంలో జాతీయ రహదారిపై పాదయాత్ర



బీమునిపట్నం : ప్రత్యేక హోదా ఉద్యమం లో భాగంగా అధిష్టానం పిలుపు మేరకు తగరపువలస జాతీయ రహదారిపై శుక్రవారం సిపిఐ,సిపిఎం, వైకాపా, జనసేన, ప్రజాసంఘాలు పాదయాత్ర నిర్వహించారు. ప్రత్యేక హోదా, రైల్వే జోన్, మన హక్కని అన్నారు. వీటి కోసం మరింత ఉధృతం చేయనున్నట్లు చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో అప్పలసూరి, ద్వార కృష్ణ(సిపిఐ),ఆర్ ఎస్ ఎన్ మూర్తి, రవ్వనర్సింగరావు (సిపిఎం) కంటుభుక్త. రామానాయుడు (ఆంధ్ర చైతన్య), జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తొలి విడతగా 1755 ఎక్రిడేషన్లు మంజూరు

## నేడు రెండవ విడతలో మరికొన్ని దరఖాస్తుల పరిశీలన



విశాఖపట్నం: జిల్లాలో జర్నలిస్టులకు సంబంధించిన ఎక్రిడేషన్ కార్డులు జారీ చేసే ప్రక్రియను వేగవంతం చేశారు. శుక్రవారం కలెక్టర్ బంగ్లాలో జరిగిన కమిటీ సమావేశంలో తొలివిడతగా 1755 ఎక్రిడేషన్ కార్డులు మంజూరుకు జిల్లా కలెక్టర్ మరియు కమిటీ ఛైర్మన్ ప్రవీణ్‌కుమార్ ఆమోదించారు. రెండవ విడతలో మరో 150 దరఖాస్తులకు సంబంధించి శనివారం కలెక్టర్ నేతృత్వంలో కమిటీ సభ్యులు చర్చించి ఆమోదం తెలియజేయనున్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి ఎక్రిడేషన్ కార్డులు జారీ చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ డైరక్టర్ వి.మణిరామ్, వైజాగ్ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు గంట్ల శ్రీనుబాబు, ఇరోతి ఈశ్వరరావు, బి.రవికాంత్, రామచంద్రరావు, సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ధరల నియంత్రణ!

ఈ మధ్య కాలంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశమే హద్దుగా చుక్కలను చేరుకుంటున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు తగ్గిపోతున్నా దేశీయంగా ఇంధన ధరలు మండిపోతున్న తీరుచూసి జనం విస్తుపోతున్నారు. ఈ తీరుగా ఇంధన ధరలు ఎందుకు పెరిగిపోతున్నాయో అంతుపట్టక తలపట్టుకుంటున్నారు. జనజీవనంపై ఈ ధరల ప్రభావం తీవ్రంగా ఉంటున్నది. నిత్యావసర వస్తువుల ధరలు మండిపోతున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల ఏర్పడే పరిణామాల పట్ల ఆర్థిక విశ్లేషకుల్లోనూ ఆందోళన వ్యక్తమవుతున్నది. ఇంధన ధరలు పెరిగితే సరుకు రవాణా వ్యయాలు పెరుగుతాయి. ఫలితంగా ఉత్పత్తుల ధరలు పెరిగి ద్రవ్యోల్బణం పెరగటానికి కారణమవుతున్నది. మరోవైపు ద్రవ్యోల్బణం కట్టడికి రిజర్వు బ్యాంకు వడ్డీ రేట్లను పెంచి అన్ని వర్గాలకు రుణ సదుపాయాలకు కళ్లెం వేస్తున్నది. దీంతో మొత్తంగా ఆర్థిక వ్యవస్థనే తీవ్రంగా ప్రభావితమై జన జీవితం అల్లకల్లోలమయ్యే పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఇలా జనజీవనంపై తీవ్ర ప్రభావం వేస్తున్న పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు అడ్డుకట్ట వేయడానికి పాలక ప్రభుత్వాలు కనీస చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరం. ఆధునికాభివృద్ధిలో ఇంధనాల పాత్ర విడదీయలేనిది. ఆధునిక జనజీవనం ఎంతగా పెట్రోలు, డీజిల్‌పైనే ఆధారపడి ఉన్నదో విడిగా చెప్పాల్సిన పనిలేదు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వాలు చమురు ధరల నియంత్రణకు చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తే అది తీవ్ర పరిణామాలకు దారితీయక తప్పదని తెలిసినా ప్రభుత్వాలు పట్టించుకోకపోవటమే ఇప్పటి దుస్థితి. పెట్రోలు, డీజిల్ ధరల పెరుగుదలకు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణం. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలతో సంబంధం లేకుండా ఎప్పుడు, ఎందుకు పెరుగుతున్నా యో అర్థంకాని పరిస్థితి నెలకొన్నది. 2008లో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు బ్యారల్ ధర 147 డాలర్లు ఉన్నప్పుడు, మన దేశంలో లీటర్ డీజిల్ ధర రూ.50 ఉన్నది. ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ ముడిచము రు ధర 67 డాలర్లు మాత్రమే. అయినా లీటర్ డీజిల్ ధర రూ.70 పైగా ఉన్నది. మన ప్రభుత్వాలు ఇంధనాలను తమ ఆదాయ వనరులు గా చూడటమే దీనికి కారణం. ఈ నేపథ్యంలో నే గత నెల మార్చి 18 నుంచి నేటివరకు 17 రోజుల్లో 14 సార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2014 నవంబర్ నుంచి 2016 జనవరి మధ్యకాలంలో పెట్రోలు, డీజిల్‌పై 9 సార్లు ఎక్సైజ్ డ్యూటీ పెంచింది. 2014 ఏప్రిల్‌లో లీటర్ పెట్రోల్‌పై ఎక్సైజ్ డ్యూటీ రూ.9.48 పైసలు, డీజిల్‌పై రూ.3.56పైసలు ఉంటే, అదిప్పుడు పెట్రోల్‌పై రూ.21.48, డీజిల్‌పై 17.33గా ఉన్నది. అంటే ఈ నాలుగేండ్లలో మోదీ ప్రభుత్వం పెట్రోల్‌పై 120 శాతం, డీజిల్‌పై 380 శాతం ఎక్సైజ్ సుంకాన్ని పెంచింది. ఒకానొక సందర్భంలో ఇంధన ధరలు పెరిగిపోతున్న తీరుపట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో ఇంధన ధరల నిర్ణయం తమ చేతుల్లో ఏమీ లేదని అంతర్జాతీయ మార్కెట్ చమురు ధరలపైన ఆధారపడే చమురు ఉత్పత్తి, సరఫరా కంపెనీలు చమురు ధరలను రోజువారీగా నిర్ణయిస్తాయని చెప్పుకొచ్చారు. ప్రారంభ దినాల్లో ఇదేదో మంచి నిర్ణయంగానే అనిపించేటట్లు అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా పెట్రోల్, డీజిల్ రేట్లు తగ్గినట్లు కనిపించాయి. కానీ ఇంధన ధరల నిర్ణయం పెట్రో కంపెనీలకే వదిలివేయటంతో ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు ఇంధన ధరలను మారుస్తూ, ఒకరోజు చారాణా తగ్గిం చి, మరోరోజు బారాణా పెంచుతూ ప్రజలతో ఆడుకుంటున్న తీరు కనిపిస్తున్నది.

పాలకులు ఇంధన ధరలతో జనజీవనంపై ఎంత భారం పడుతున్నదన్న ఆలోచన లేకుండా తమకు వస్తున్న పన్ను మొత్తాలపైనే దృష్టిసారిస్తున్నారు. అయితే తప్పనిసరి పరిస్థితుల్లో, అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెరిగిపోయినప్పుడు ధరలు పెరిగితే ప్రజలు కూడా అర్థం చేసుకుంటారు. గల్ఫ్ సంక్షోభ సమయంలో ఇదే పరిస్థితి ఏర్పడితే లీటరు పెట్రోల్, డీజిల్ ధరలు రూ. 80కి చేరినా పెద్దగా వ్యతిరేకత వ్యక్తంకాలేదు. కానీ అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు తగ్గినా ఇక్కడ ధరలు పెరుగుతుండటం పట్ల ప్రజల్లో తీవ్ర అసహనం నెలకొంటున్నది. ఇం ధన ధరల సమస్య ఇంత తీవ్రంగా ఉన్నా కేంద్రం తాము చేయగలిగిందేమీ లేదని చేతులెత్తేయ టం బాధ్యతారాహిత్యమే. తాము చేయగలిగింది చేయకుండా రాష్ట్రాలు మాత్రం వ్యాట్ తగ్గించి, పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ కిందికి తీసుకురావాలని ఉచిత సలహా ఇవ్వటం ఆక్షేపణీయం.

## అంగన్వాడీలకు బయోమెట్రిక్ హాజరు నుండి విమోచన కల్పించాలి

### అంగన్వాడీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అప్పలరాజు డిమాండ్



ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు

నర్సీపట్నం : అంగన్వాడీలకు బయోమెట్రిక్ హాజరు నుడి విమోచన కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అంగన్వాడీ అసోసియేషన్(ఏఐటియుసి) జిల్లా అధ్యక్షులు ఎం.అప్పలరాజు ఆధ్వర్యంలో నర్సీపట్నం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. సిడిపిఒ ఎం.శ్రీకళకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను వదిలి వేరే చోటుకు వెళ్లి బయోమెట్రిక్ హాజరు వేయడం వల్ల చిన్నారులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. ఆ సమయంలో పిల్లలకు ఏదైనా జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. గత నెల 14వ తేదీన ఏఐటియుసి నాయకులకు రాష్ట్ర కమిషనర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రెండు నెలల పాటు వేతనాలు ఇవ్వలేదన్నారు. బిల్లుల విషయం షరామామూలుగానే ఉందన్నారు.

కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి గడమాల ఆశాజ్యోతి, ఉపాధ్యక్షులు మణి, భవానీ ఉన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో యర్రయ్యమ్మ, రాజేశ్వరి, దేవి తదితరులు పాల్గొన్నారు.

## హోదా ఉద్యమానికి సినీ పరిశ్రమ మద్దతు ఇవ్వాలి



విశాఖపట్నం: హోదా ఉద్యమానికి సినీ పరిశ్రమ మద్దతు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా పేరిట సమితి డిమాండ్ చేసింది. పెద్ద ఎత్తున ఉద్యమం నడుస్తుంటే సినీ పరిశ్రమ స్పందించడం లేదని ఆరోపించింది. సినీ పరిశ్రమ తీరుకు నిరసనగా శుక్రవారం గవర్నర్ బంగ్లా సమీపంలో త్వరలో విడుదల కానున్న అల్లు అర్జున్ నటిస్తున్న నా పేరు సూర్య, మహేష్‌బాబు నటించిన భరత్ అను నేను, నాని నటించిన కృష్ణార్జున యుద్ధం సిని మాల పోస్టర్లను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పోరాట సమితి అధ్యక్షుడు జి.ఏ.నారాయణరావు మాట్లాడుతూ హోదా ఉద్యమానికి సినీ పరిశ్రమ స్పందించకుంటే తాము త్వరలో విడుదల కానున్న సినిమాలను విడుదల కాకుండా అడ్డు కుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పూసర్ల బాల కృష్ణ, శ్యామ్‌సుందర్‌నాయుడు, వై.తిలక్, షారూఖ్, స్వరూప్, యుగంధర్, శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత కీళ్ళమార్పిడి అవగాహన సదస్సు

### ఆదర్శ ఆర్థోపెడిక్ సెంటర్‌లో నిర్వహణ



విశాఖపట్నం : ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కీళ్లమార్పిడికి సంబంధించి ఈ నె 7వ తేదీన ఉదయం 9 గంట నుంచి జిల్లా పరిషత్ దరి అమెరికన్ ఆసుపత్రి ఎదురుగా గల అదర్శ ఆర్థోపెడిక్ సెంటర్‌లో ఉచిత అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు ప్రముఖ కీళ్ళమార్పిడి, కంప్యూటర్ నావిగేషన్ స్పెషలిస్ట్ డాక్టర్ ఐ.సతీష్‌రాజు తెలిపారు. మోకాళ్ళ నొప్పు ఆర్థ్రటీస్ బాధితులతో సహా అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాని కోరారు. ఆర్థోపైలెట్ నావిగేషన్ కపిపెట్టిన జర్మనీకి చెందిన డాక్టర్ పీకార్డ్ దగ్గర శిక్షణ తీసుకున్న ఏకైక భారత సర్జన్ తానని తెలిపారు. దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ఐదవ జనరేషన్ జీరో ఎర్రర్ నేవిగేషన్ ద్వారా వైద్యం అందజేయటం జరుగుతోందన్నారు. విశాఖలో సెంటర్‌ను ఏర్పాటుచేసి అనేక వేమందికి కీళ్ళమార్పిడి సర్జరీను విజయవంతంగా చేసామన్నారు. ప్రపంచపు అత్యంత ఖరీదైన అత్యాధునిక కంప్యూటర్ నావిగేషన్ టెక్నాజీ ద్వారా గోల్డ్ కీళ్ళమార్పిడి విజయవంతంగా చేస్తున్నా మన్నారు. భారత ప్రభుత్వా ఆదేశా మేరకు ఈ గోల్డ్‌కీళ్ల మార్పిడి 40 శాతం మాత్రమే చేయుగలుతున్నా మన్నారు. అందరికీ అందుబాటు ధరల్లో వైద్యాన్ని అందిస్తున్నామని, అదేవిధంగా ఈహెచ్ఎస్, ఇన్సూరెన్స్, కంపెనీకు సంబంధించి రోగుకు నగదు రహిత వైద్యాన్ని అందిస్తు న్నామన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని ఉచిత అవగాహన సదుస్సును ఏర్పాటుచేసామన్నారు. దీనిలో భాగంగా ఉచితంగా ఎముక సాంద్రత పరీక్షు నిర్వహిం చడంతో పాటు, ఫిజియోథెరపీ పరీక్షు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా అర్హులైన రోగుకు క్ష రూపాయ ప్యాకేజీతో ఇంపోర్టడ్ కీళ్లు అమరుస్తామన్నారు. మరిన్ని వివరాకు 8247816602, 9849999357 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాని కోరారు.



**విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నియామకాలను రద్దు చేయాలని తుల్లి చంద్రశేఖర్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం తెలియజేసిన విశాఖనగర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మళ్లా విజయప్రసాద్, కొయ్య ప్రసాద్‌రెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి, బోని శివరామకృష్ణ, పసుపులేటి ఉషాకిరణ్, గరికిన గౌరి తదితరులు పాల్గొన్నారు.**

## సమయం

### మనిషి ప్రవర్తన

మంచి మనస్సు ఆలోచనా ధోరణి
సమాజ శ్రేయస్సు, పరుల హితం
పరోపకారం, క్షమాగుణం
సహనం, సర్వజీవ సమానత్వం
సాత్విక ప్రవర్తన, మితభాషణం
సజ్జన సాంగత్యం, ప్రేమతత్వం
సత్పురుషుల ఆలోచనా తత్వం
మనందరికీ స్ఫూర్తిదాయకం
కోరికలను నియంత్రించుకోవడం
అరిషడ్వర్గాలను లోబరుచుకోవడం
మానవసేవే ప్రధాన కర్తవ్యంగా
ముందుకు సాగడం అవశ్యం

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : ఛైత్ర; తిథి : సప్తమి రా.10.43; మూల మ.2.06; మ.వ.12.20ల 2.06; రా.వ.12.44ల 2.30 | శనివారం 07-04-2018

**a మేషం** : ఊహించని ఖర్చులు వల్ల స్వల్ప ఇబ్బందులు తప్పవు. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేయవలసి వస్తుంది. బంధువులను కలుసుకుంటారు. స్త్రీలకు షాపింగ్‌లోనూ, వాహనం నడుపు తున్నపుడు ఏకాగ్రత ముఖ్యం.నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తి నిస్తాయి.

**b వృషభం** : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కో వలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి.

**c మిథునం** :స్త్రీలకు, గృహ వాతావరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడాకారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు.

**d కర్కాటకం** :విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రముఖులను కలుసుకుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. మీ సంతానం ఉన్నతి కోసం కొత్తకొత్త పథకాలు రూపొందిస్తారు. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి.మీ స్థోమ తకు మించిన వాగ్దానాల వల్ల ఇబ్బందుల ఎదుర్కొంటారు.

**e సింహం** :పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమ వుతుంది. నిరుద్యోగులకు సదావకాశాలు లభించిన సద్వినియోగం చేసు కోలేరు. ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది.

**f కన్య** : కొంతమంది మీతో సన్నిహితంగా ఉంటూనే చాటుగా అపకారం తలపెట్టేందుకు యత్నిస్తారు. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తిని కొనుగోలుచేయు యత్నాలు ఫలిస్తాయి. పనులు మొదట్లో మందగించినా క్రమేపీ పూర్తికాగలవు. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకోగలగుతారు.

**g తుల** : కాంట్రాక్టర్లకు కార్మికులతో సఖ్యత నెలకొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. భాగస్వామి మాటతీరు, కదలికలను గమనించడం ఎంతైనా మంచిది. మొక్కుబడులు తీర్చుకోవాలనే మీ సంక ల్పం నెరవేరుతుంది.

**h వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాల్లో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్ట మవుతుంది. సభలు, సమావేశాలల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు.

**i ధనుస్సు** : ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారులకు శుభదాయకం. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. ఆకస్మిక ఫీజులు, బిల్లులు చెల్లిస్తారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. సోదరీ, సోదరులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం.

**j మకరం** : ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ సంతానం మొండివైఖరి వల్ల చికాకులు వంటివి ఎదుర్కొంటారు. ఫైనాన్స్ వ్యాపారస్తులకు ఖాతాదారుల నుంచి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశం లభిస్తుంది. పెద్దలతో కుటుంబ విషయాలు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు.

**k కుంభం** :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. నిరుద్యోగులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. కుటుంబ విషయాల్లో స్త్రీలకు పట్టుదల, పంతాలు మంచిది కాదు. ఉద్యోగ స్తులకు హోదాతో పాటు బరువు బాధ్యతలు పెరుగుతాయి. ఉపాధ్యాయులకు పనిభారం అధికమవుతుంది.

**L మీనం** : గృహంలో మార్పులు, చేర్పులు అనుకూలమైన కాలం. బ్యాంకు డిపాజిట్లు, దీర్ఘ కాలిక పెట్టుబడులకు అనుకూలం. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్టమవుతుంది.


## హోరెత్తిన తెలుగుదేశంపార్టీ ఆందోళన

### పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ.. ధర్నా



అనకాపల్లి : తెలుగుదేశం పార్టీ అనకాపల్లి నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు శుక్రవారం పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ప్రత్యేక హెూదా విభజన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శనలు నిర్వహించారు. పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ప్లేకార్డులు ప్రదర్శించారు. సుమారు 1000 మంది ఈ ర్యాలీలో పాల్గొని భారతీయ జనతాపార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. నాలుగేళ్లుగా విభజన హామీలు అమలుచేస్తామని హామీ ఇచ్చి భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసిందని ఈ సందర్భంగా రూరల్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బుద్ద నాగజగదీష్ ధ్వజమెత్తారు. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి వ్యతి రేకంగా చంద్ర బాబునాయుడు నాయకత్వంలో రాజీలేని పోరాటం చేస్తామని హెచ్చరించారు. విభజన హామీ లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు. లేకుంటే ఆందోళన ఉదృతం చేస్తామ న్నారు. అలాగే నూకాంబిక దేవ స్దానం అభివృద్ధి కమిటీ సభ్యులు కొణతాల వెంకటరావు మాట్లాడుతూ పీలా గోవింద సత్య నారాయణ నాయకత్వంలో అనకాపల్లి కేంద్రంగా ఎంపీలు చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా మరిన్ని ఆందోళన చేపడతామని తెలిపారు. ప్రత్యేక హెూదా ఇవ్వాల్సిందేనని హెచ్చరించారు. ఎన్టీఆర్ సర్కిల్‌లో ధర్నా నిర్వహించారు. దీంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభించింది. తెలుగుదేశం పార్టీ నాయకులు కాండ్రేగుల సత్యవతి, బివిఎస్‌ఎంకే జోగి నాయుడు, బొలిశెట్టి శ్రీనివాసరావు, కుప్పిలి జగ న్మోహనరావు, కొణతాల రత్నకుమారి, మళ్ల సురేంద్ర, పచ్చికూర రాము, పొలిమేర ఆనంద్, పెద్దఎత్తున కార్య కర్తలు పాల్గొన్నారు.

## కుదుటపడ్డ అవంతి ఆరోగ్యం



అనకాపల్లి : అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు (అవంతి) ఆరోగ్యం కుదుట పడింది. గురువారం ఢిల్లీలో అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరిన ఆయన ఆరోగ్యం కుదుట పడిందని, కుటంబ సబ్యులు తెలిపారు. ఎంపీ నిరసనకు మద్దతుగా సెంటర్ హాలులో నినాదాలు చేస్తూ రక్తపోటుకు గురై స్వల్ప గుండెపోటు రావడంతో వెంటనే హుటా హుటీన ఆసుపత్రిలో చేర్చారు. మెరుగైన వైద్యం అందడంతో కోలుకున్నారని ఎవరు ఆందోళనకు గురికావద్దని తెలిపారు. ఆయన్ని పలువురు, ఎంపీలు, తెలుగుదేశం పార్టీ నాయ కులు, పరామర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా సమాచారం తెలుసుకున్నట్లు తెలిసింది.

## ప్రత్యేక హోదా కోసం ర్యాలీ

రావికమతం : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పనలో కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వాలు చేసిన నమ్మకద్రోహానికి నిరసనగా జనసేన, సిపిఎం, సిపిఐ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్రలు చేస్తున్న నేపథ్యంలో రావికమతం మండల కేంద్రంలో కూడా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.గోవిందరావు, జనసేన మండల నాయకులు పాశపు నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక హోదా ప్రకటించాలన్నారు. రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలు నెరవేర్చాలన్నారు. ఆంధ్రరాష్ట్రం 5 కోట్ల మంది జీవితాలు ప్రత్యేక హోదాపై ఆధారపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి కె.సత్యవతి, సిపిఎం డివిజన్ కన్వీనర్ ఈరెల్లి చిరంజీవి, బి.నూకరత్నం, కెవిపిఎస్ నాయకులు పి.అర్జున్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి అన్నివిధాలా కట్టుబడి ఉంది

### అనంతగిరి ఎంపీపీ గుజ్జెలపైడితల్లి



అనంతగిరి : మండలంలోని శుక్రవారం భీంపోలు పంచాయతీ లోగల చిమిడిపల్లి గ్రామంలో ప్రభుత్వం గ్రావిటీ పథకం మంజూరు చేసింది.

పై పథకంనకు అనంతగిరి ఎంపీపీ గుజ్జెలపైడితల్లి జిల్లాపరిషత్ ఉపాధ్యక్షుడు కొట్యాడ అప్పారావు పనులు ప్రారంభించారు ఈకార్యక్రమములో మాట్లాడుతు ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికిఅన్నివిధాల కట్టుబడి ఉన్నదని ఆమె అన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## ఏరియాలో ఆసుపత్రిలో
# అంబులెన్స్ ప్రారంభం



అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న మంత్రి తనయుడు రాజేష్

నర్సీపట్నం : నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో నూతనంగా మినీ అంబులెన్స్‌ను రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి చింతకాయల అయ్యన్న తనయుడు రాజేష్ చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా రాజేష్ మాటా డుతూ నర్సీపట్నం ఆసుపత్రికి రాష్ట్రంలో మంచి పేరుగాంచిందన్నారు. జిల్లాలో మొదటి స్థానంలో ఏరియా ఆసుపత్రి నిలవడం మంచి విషయ మన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరిండెంటెంట్ సుధాశారదా, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## 6వ వార్డుల్లో
# సంకల్ప శ్రీ గౌరి సేవ సంఘం



ఎన్నికైన శ్రీగౌరిసేవ సంఘం

నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీలోని 6వ వార్డులో సంకల్ప శ్రీగౌరి సేవ సంఘం ఏర్పాటు చేశారు.

దీనిలో ప్రెసిడెంట్‌గా పిల్లా వెంకటేశ్వరరావు, సెక్రటరీ గొంప వెంకటేశ్వరయాదవ్, వైస్ ప్రెసిడెంట్ ఎస్.సూర్యచక్రం, జాయింట్ సెక్రటరీ ఎస్.కన్న, ఇసి మెంబరు ఎస్.వెంకటలక్ష్మి, చామంతుల వెంకటేశ్వరరావు వార్డులో సభ్యులు అందరూ కలిసి ఎన్నుకున్నారు. ఎస్‌విడిఎస్ కోఆర్డినేటర్ వి.కృష్ణ, వార్డు కౌన్సిలర్ ఆడారి రమణమ్మ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగాయి.

## బీజేపీ కార్యాలయంలో
# ఘనంగా బీజేపీ 39వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ 39వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన నగర అధ్య క్షులు ఎం నాగేంద్ర మాట్లాడుతూ పార్టీ ఆవిర్భా వానికి దారితీసిన పరిస్థితులు దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కొరకు పార్టీ చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరిం చారు. అలాగే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కేటాయించిన వివిధ విద్యాసంస్థలు, ప్రాజెక్టులు, నిధుల గురించి సవివరంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ నగరం ఎదుర్కొంటున్న నీటి ఎద్దడిని నివారించడానికి పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా విశాఖపట్నం నగరానికి త్రాగు నీరు మరియు పరిశ్రమలకు కావలసిన నీరు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినా ఇంతవరకు అందించలేదు, కావున నగరంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని అన్నారు.

ప్రజాస్వామ్యం పట్ల పూర్తి శ్రద్ధ కలదని చెప్పే రాష్ట్ర ముఖ్య మంత్రి, విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను ఆరు సంవత్స రాలుగా నిర్వహించక పోవడాన్ని, ముఖ్యమంత్రి ద్వంద్వ వైఖరికి నిదర్శనంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ వైస్ చైర్మన్ కాశీ విశ్వనాథరాజు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొల్లి రత్నకుమారి, రాజకుమారి. నరేంద్ర ప్రకాష్, నారాయణరావు, ప్రకాష్ రెడ్డి, నగర ప్రధాన కార్యదర్శులు అప్పల కొండ యాదవ్, వీ.రవీంద్ర రెడ్డి, కేశవకాంత్, నగర ఉపాధ్యక్షులు సులోచన రెడ్డి, సుహాసిని ఆనంద్, నగర కార్యదర్శి వరలక్ష్మి, దామోదర్ యాదవ్, రవి కుమార్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయ కులు మాదేటి కనకారావు, సుజాత, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా కోసం పోరులో ఉద్యోగులు సహకరించాలి
## జెడ్పీ ఛైర్‌పర్సన్ లాలం భవానీ భాస్కర్



విశాఖపట్నం: రాష్ట్రానికి ప్రత్యేక హోదా సహా విభజన హామీలు అన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ పార్లమెంటు సాక్షిగా జరుపుతున్న పోరులో ఉద్యోగులు కూడా తమ వంతు సహకారం అందించాలని విశాఖపట్నం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ లాలం భవానీ భాస్కర్ పిలుపునిచ్చారు. విభజన హామీలు అమలుచేయాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ పంచాయితీరాజ్ ఉద్యోగులు శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో భోజన విరామ సమయంలో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో ఆమె పాల్గొని ప్రసంగించారు. జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని పంచాయితీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ కార్యాలయంలోని ఉద్యోగులు అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించిపెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రదర్శనలో పాల్గొన్నారు. పంచాయితీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.సత్తిబాబు, యు.కూర్మారావు, డిప్యూటీ సిఇఓ బి.శ్రీనివాసరావు, టీడీపీ సీనియర్ నాయకులు లాలం భాస్కరరావులు ప్రసంగించారు.

జిల్లా సంఘ కార్యవర్గ సభ్యులు డి.సూర్యనారాయణ, కె.గౌతమ్‌లు, ఎన్.వి.రామరాజు, బి.లక్ష్మణరాజు, ప్రసాద్, లక్ష్మీనారాయణ, కొండలరావు తదితరులు పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయటం విశేషం.

# భీమిలిలో ప్రత్యేక హోదా ఇవ్వాలని టీడీపీ మహిళల నిరాహారదీక్ష



భీమునిపట్నం : ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని జిల్లా తెలుగు మహిళా ఆధ్వర్యంలో స్థానిక గంటస్థంభం వద్ద శుక్రవారం నిరాహారదీక్ష చేసారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లా రూరల్ తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి మాట్లా డుతూ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు ఈ దీక్ష చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా వస్తే చాలా ఉపయోగాలు ఉన్నాయని చెప్పారు.

ప్రత్యేక హోదా వచ్చే వరకూ అందరూ రాజకీయాలకతీతంగా ఉద్యమాలు చేయాలని అన్నారు. భీమిలి ఎంపిపి యరబాల కృష్ణవేణి మాట్లాడుతూ బిజెపి టీడీపీ కి మంచి చేస్తాదనీ సిఎం బీజేపీతో కలిసి పని చేసిందనీ అన్నారు. మోడీ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నట్లు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజు, మహిళలకు పల్ల రసం ఇచ్చి దీక్ష విరమిపం జేసారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆనందపురం, ఎంపీపీ లు సి.హెచ్. వరలక్ష్మి, జడ్పీటీసీ సరగడ అప్పారావు, అనిల్ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షురాలు పి.లక్ష్మి,మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వి.కాంతమ్మ,అర్గ నైజింగ్ కార్యదర్శి వి.సరోజినీ, జహనారా, మంగాదేవి ,పి.ఎల్లయమ్మ,కె.దుర్గ, టీడీపీ నాయకులు పి.యోగి, చురకల రమణ,గిడుతూరి.శ్రీనివాసరావు, కాసరపు నాగరాజు, ఎస్.సూర్యనారాయణ, కనకల అప్పల నాయుడు, మారోజు. సంజీవ్, ఎస్,జోగారావు, కె.కృష్ణారావు, కె.అప్పన్న, జి.పోలిరాజు. వి.కోదండ తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# క్వారీలో ట్రాక్టర్ బోల్తా
## ఒకరు మృతి
### కేసు దర్యాప్తు చేస్తున్న పరవాడ సిఐ స్వామినాయుడు

పరవాడ: పరవాడ మండలము దిబ్బల గొర్లివానిపాలెం పరిధి సర్వేనెంబర్ ఒకటిలో గల క్వారీలో శుక్రవారము ట్రాక్టర్ బోల్తాపడి ఒకరు మృతి చెందారు. దీనికి సంబంధించి పరవాడ సిఐ స్వామినాయుడు తెలిపిన వివరాలు ప్రకారము శుక్రవారము ఉదయం రాయి కోసమై క్వారీలోకి వెళ్ళిన ట్రాక్టర్ అదుపు తప్పి నలభై అడుగులు ఎత్తు నుండి క్రిందకి పడిపోయింది. ట్రాక్టర్ నడుపుతున్న మరిశివానిపాలానికి చెందిన డ్రైవర్ ఎమ్.తాతారావు (నలభై ఐదు సంవత్సరాలు) తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయన్ని అగనంపూడి హస్పటిల్‌కి తీసుకు వెళ్ళారు. కొద్దిసేపటికే ఆయన మృతిచెందారు. ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని పరవాడ సిఐ బి.సి.హెచ్.స్వామినాయుడు, ట్రాఫిక్ సిఐ లక్ష్మి, ట్రాఫిక్ ఎస్ఐ రమేష్ పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారుఈ ప్రమాదంపై పరవాడ సిఐ స్వామి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రత్యేక హోదా కోసం ర్యాలీ

కొయ్యూరు : కేంద్రం దిగివచ్చి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని పిఆర్‌టియు మండల అధ్యక్షులు కంచె మురళీ అన్నారు. మండలంలోని గుడ్లపల్లి జంక్షన్ నుంచి స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా అల్లూరి యూత్ నుంచి ఎల్‌వివిఎం.సురేష్‌కుమార్ మాట్లా డుతూ విభజన హామీలు అమలు చేస్తామని కేంద్రంలో అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో పదవులు చేపట్టి ఇప్పుడు మొండి చేయి చూపుతున్నారన్నారు. కేంద్రం 5 కోట్ల ఆంధ్రుల అన్న విషయం గుర్తించుకోవాలని ఆయన అన్నారు. రానున్న 2019 సార్వత్రిక ఎన్నిలక్లో బిజెపికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు ఎస్.భరత్, ఇ.సతీష్, కె.బాబురావు, జి.పంతులు, వరలక్ష్మి, అల్లూరి యూత్ కె.శ్రీనుబాబు, ఎ.నూక రాజు, ఎస్.చిన్నిబాబు, కె.సూరిబాబు, జె.శేఖర్, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా కోసం టీడీపీ బైక్ ర్యాలీ



ప్రత్యేక హోదా కోసం టీడీపీ బైక్ ర్యాలీ

సబ్బవరం: ప్రత్యేక హోదా కోసం టీడీపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పెందుర్తి ఎమ్మెల్యే బండారు నాయకత్వాన పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం మూడురోడ్ల కూడలి నుంచి ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే బండారు పూలమాలలు వేసి నివాళులర్పించి పెందుర్తి వరకు బైక్‌ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మళ్ళీ మోసం చేసిందని ఆరోపించారు. నాలుగు సంవత్సరాల నుండి ప్రత్యేక ప్యాకేజి ఇస్తానని నమ్మించి ఇవ్వకపోగా బీజేపీ నాయకులు ఆంధ్రప్రదేశ‌కి ఎన్నో నిధులు ఇచ్చామని ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇచ్చి తీరాలని కోరుతున్నామని అన్నారు. దానికి అనుగుణంగానే బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ప్రత్యేక హోదా మా నినాదమని అన్నారు. విశాఖజిల్లా అంతా టీడీపీ శ్రేణులు బైకు ర్యాలీ నిర్వహించాలని అప్పుడే కేంద్రం దిగివస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహలక్ష్మినాయుడు, విశాఖ టీడీపీ ఉపాధ్యక్షుడు గవర అప్పారావు, గండి దేముడు, మోపాడ రాజు, మొల్లి ముత్యాలు, శరగడం శంకరరావు, దొడ్డి ప్రకాష్, గంగ రాజు, మడ్డు సూర్యనారాయణ, కె.శ్రీను, రేషిపూడి పల్ల తాతారావు, కె.గెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి కష్టాలు షురూ...

యలమంచిలి రూరల్ : మండలంలోని లైను కొత్తూరు పంచాయతీ రామకృష్ణాపురం కాలనీలో వారం రోజులుగా తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నీటి పథకాలు మరమ్మత్తుకు గురైతే 24 గంటల్లో పునరుద్ధరించాలని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశిస్తున్నా మండలంలో అమలు కావడం లేదు. కాలనీ వాసుల ఇబ్బందులను గుర్తించి సుందరపు సేన ట్యాంకు ద్వారా నీటి సరఫరా చేస్తోంది. ఎస్.రాయవరం మండలం సోముదేవునిపల్లి గ్రామ సమీపంలోని వరహానది నుంచి పైపులైను ద్వారా లైనుకొత్తూరు పంచాయతీకి నీటి సరఫరా అవుతుంది. అయితే లైను కొత్తూరు వద్ద పైపులైన్ మరమ్మత్తుకు గురైనట్లు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తెలిపారు.

## ఘనంగా
## బీజేపీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



కంచరపాలెం : జివిఎంసి 40 వ వార్డు పరిధి మర్రిపాలెంలో బిజెపి వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు బిజెపి 40 వ వార్డు అధ్యక్షులు కాళ్ళ ఆదిబాబు ఆధ్వర్యంలో మర్రిపాలెం ప్రధాన రహదారి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి నగర ఉపాధ్యక్షురాలు శ్యామల దీపిక పాల్గొని పార్టీ జండాను అవిష్కరించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు శక్తి వంచనలేకుండా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు మహిళా ఉపాధ్యక్షురాలు మణిక్యమ్మ, ఉపాధ్యక్షుడు ఆర్.మాణిక్యం, కార్యదర్శి ఎస్.లక్ష్మణ్ రెడ్డి, బూత్ కమిటి అధ్యక్షులు పి.వి.ఎన్. రాజు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్యాక్‌లాగ్ పోస్టులు
# వెంటనే భర్తీ చేయాలి

కొయ్యూరు : జిల్లాలో బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీకి కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని భారతీయ ఆదివాసీ సమాఖ్య అధ్యక్షుడు గడుతూరి రామ్‌గోపాల్ కోరారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బ్యాక్‌ల్యాగ్ పోస్టుల భర్తీకి సిఎం ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని, అయితే వాటిని బేఖాతర్ చేస్తూ కలెక్టర్ ఇంత వరకు చేయలేదన్నారు. మిగిలిన అన్ని జిల్లాల్లోను నోటిఫికేషన్లు విడుదల చేశారని చెప్పారు. ఇక్కడ అధికారుల నిర్లక్ష్యాన్ని వివరిస్తూ సాంఘిక సంక్షేమశాఖ మంత్రి నక్కా ఆనంద్‌బాబుకు ఫిర్యాదు చేస్తామన్నారు. 2001 నుంచి బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావం

నాతవరం : నాతవరం మండలంలో బిజెపి ఆవిర్భవ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్య క్రమంలో నాయకులు కరక నర్సింహమూర్తి, సత్యనారాయణ, కరక చంద్రశేఖర్ ఉన్నారు. అదే విధంగా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పేరూరి బుల్లిదొర ఆధ్వర్యంలో ఆవిర్భవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల మహిళా మోర్చ అధ్యక్షులు పి.సత్యకళ, నాయకులు దావీదు పాల్గొన్నారు.

# దళిత వాడల అభివృద్ధికి కృషి
## బండారు అప్పలనాయుడు



దళిత తేజం కార్యక్రమంలో మాట్లాడుతున్న బండారు అప్పలనాయుడు

సబ్బవరం: దళిత తేజం తెలుగుదేశం కార్యక్రమం ద్వారా దళితవాడలు అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని పెందుర్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బండారు అప్పలనాయుడు అన్నారు. మండలంలోని ఆరిపాక పంచాయితీలో విశాఖ డైరీ డైరక్టర్ శరగ డం శంకరరావు అధ్యక్షతన శుక్రవారం దళిత తేజం తెలుగుదేశం కార్యక్రమంలో పెందుర్తి ఇన్‌ఛార్జి బండారు అప్పలనాయుడు పాల్గొని మాట్లాడుతూ దళితుల కోసం ప్రభుత్వం వివిధ పథకాలు అమలు చేసిందన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా దళితులు కోసం తెలుగుదేశం పార్టీ పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహలక్ష్మి నాయుడు, గండి దేముడు, దొడ్డి ప్రకాష్, బుచ్చిరాజు, కొటాన అప్పారావు, భర్నికాన సాయినాధరావు, బొండా సత్యారావు, బంగారు నాయుడు, కె.గడ్డిప్పా, రొంగలి దేముడు బాబు, ఎం.అక్కుబాబు, పల్లా తాతారావు, ఎం.సూర్య నారాయణ, గవర అప్పారావు, కె.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరాయ విద్యుత్ కొరకు ఒకే ఏడాదిలో 100 సబ్‌స్టేషన్లను నిర్మించి
# చరిత్ర సృష్టించిన ఏపిఈపిడిసిఎల్



విశాఖపట్నం: తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ అందించేందుకు 2017-18 ఆర్థిక సంవత్సరంలో 100 33/11/కెవి సబ్‌స్టేషన్లను నిర్మించి ఏపిఈపిడిసిఎల్ చరిత్ర సృష్టించిందని సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ హెచ్.వై.దొర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలననుసరించి ప్రజలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయడమే ధ్యేయంగా ఏపిఈపిడిసిఎల్ సంస్థ ఈ పథకాలను చక్కగా ఉపయోగించుకుని 2017-18 ఆర్థిక సంవత్సరంలో 100 33/11/కెవి సబ్‌స్టేషన్లను నిర్మించిందని, ఇందులో 87 అవుట్‌డోర్ సబ్‌స్టేషన్లు, 13 ఇండోర్ సబ్‌స్టేషన్లు వున్నాయన్నారు.

ఏపీఈపీడీసీఎల్ సంస్థ ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఐపిడిఎస్ పథకం కింద 57.6కోట్లు, డిడియుజిజెవై పథకం కింద 118.77కోట్లు, టి&డి కోసం మరో 1.9 కోట్లు వెచ్చించిందన్నారు. ఏపీఈపీడీసిఎల్ సంస్థ చరిత్రలోనే ఇది ఒక మైలురాయిని, ఒక్కొక్క 33/11/కెవి సబ్‌స్టేషన్ ఛార్జ్ చేయడానికి సుమారు 3,4 రోజుల సమయం పట్టిందని, స్థల సేకరణ, లైన్ల నిర్మాణం లాంటి ఎన్నో అడ్డంకులు అధిగమించి ఏపిఈపిడిసిఎల్ ఈ ఘనత సాధించిందన్నారు.

ఈ సందర్భంగా ఛైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ హెచ్.వై.దొర అధికారులను, సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులో పాలుపంచుకున్న అన్ని శాఖలకు కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

# ప్రత్యేక హెూదా కోరుతూ బైక్ ర్యాలీ



అమలాపురం : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా కోరుతూ తెలుగు తమ్ముళ్ళు అమలాపురం పట్టణంలో శుక్రవారం నాడు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేక హెూదా ఆంధ్రుల హక్కు అంటూ నినాదాలు చేశారు. తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయుడుకు అనుకూలంగా నినాదాలు చేశారు. ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా నాడు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్‌ను విభజిస్తే, ఇప్పుడు బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వకుండా మోసం చేసిందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మెట్ల రమణబాబు మండిపడ్డారు. దివంగత మాజీ మంత్రి డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు నివాసం వద్ద నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ ముమ్మిడివరం గేటు సెంటర్, గడియార స్థంభం సెంటర్, బస్టాండ్, నల్లవంతెన, ఎర్రవంతెనల మీదుగా మెట్ల నివాసం వరకూ సాగింది. ఈ సందర్భంగా గడియార స్థంభం సెంటర్‌లో తెదేపా వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి తెదేపా నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మెట్ల రమణబాబు, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, మున్సిపల్ ఛైర్మన్ చిక్కాల గణేష్, జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి నల్లా స్వామి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, పట్టణ తెదేపా అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్, కార్యదర్శి భాస్కర్ల రామకృష్ణ, వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ కర్రి దత్తుడు, మున్సిపల్ కౌన్సిలర్లు యాళ్ళ నాగ వెంకట సతీష్, దున్నాల దుర్గ, జంగా అబ్బాయి వెంకన్న, ఆశెట్టి ఆదిబాబు, తెదేపా నాయకులు అల్లాడ స్వామినాయుడు, చిల్లా పురుషోత్తం, నల్లా మల్లిబాబు, ఎం.వి.ఎస్. చౌదరి, బోనం సత్యప్రసాద్, సంసాని సోమశేఖర్, బత్తుల సాయి, నల్లా చిట్టిబాబు, బోనం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## బయోమెట్రిక్ నుండి క్షేత్రస్థాయి సిబ్బందిని మినహాయించాలి

కాకినాడ: వైద్య ఆరోగ్య శాఖలోని కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల పెంపుకై విడుదల చేసిన జివో నెం27 లోపభూయిష్టంగా ఉందని దానిని సవరించి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలంటూ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పలివెల శ్రీనివాసరావు డిమాండ్ చేసారు. శుక్రవారం స్థానిక జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద యుఎం అండ్ హెచ్ఇయు ,ఎన్‌హెచ్ఎం. ఎంప్లాయిస ఫెడరేషన్ ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జివో27ను సవరించాలని, క్షేత్ర స్థాయి సిబ్బందికి బయో మెట్రిక్ విధానం నుండి మినహాయింపు నివ్వాలని డిమాండ్ చేసారు. ఆన్ లైన్ జీతాలకు బయో మెట్రిక్ లింక్ పెట్టరాదని జివి.రమణ అన్నారు.కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు బదిలీ అవకాశం కల్పించాలన్నారు. 104,108 ,ట్రామాకేర్ ఉద్యోగులకు జీతాల పెంపు వర్తింప చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు రాధాకృష్ణ, ట్రెజరర్ స్వామి, కార్యదర్శి జోగిరాజు,కవీంద్ర, సెకండ్ ఎఎన్ఎం నాయకురాలు ప్రభారాణి, ఎస్ఎన్‌సియు విజయ శాంతి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగాబైక్ ర్యాలీ



అన్నవరం/తొండంగి: తూ.గో.జిల్లా తొండంగి మండలంలో కేంద్రం మొండివైఖరికి నిరసనగా తెలుగుదేశం పార్టీఉద్యమాన్ని ఉధృతం చేసింది. అందులో భాగంగా శుక్రవారం తొండంగి మండలంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం తుని నియోజకవర్గ ఇంచార్జ్ యనమల కృష్ణుడు ఆధ్వర్యంలో జిల్లా టీడీపీ ఉపాధ్యాక్షులు పోల్నాటి శేషగిరిరావు, తొండంగి మండల టీడీపీ అధ్యక్షులు యడ్ల బేతాళుడు(రాజా).మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీనిర్వహించి అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి తొలి పావాంచ వద్ద కొబ్బరికాయ కొట్టి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా రావాలని సత్య దేవున్ని ప్రార్థించారు. అలాగే బిజేపి ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్‌కి ఇచ్చిన వాగ్దానాన్ని వెంటనే అమలు చేసి ప్రత్యేక హోదా కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల. కాశి, చీకట్ల.చక్రరావు, కామిరెడ్డి. సింహాద్రి, గాదె.గిరి, టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గరల్స్ హాస్టల్ విద్యార్థికి గాయాలు

పెద్దాపురం : స్థానిక మునిసిపల్ కార్యాలయం సమీపంలో గల బాలికల వసతిగృహంలో 8వ తరగతి చదువుతున్న గౌరీపార్వతి అనే విద్యార్థి ప్రమాదవశాత్తు మేడపై నుండి జారిపడి గాయాలపాలైనట్లు హాస్టల్ వార్డెన్ బి. శ్రీవల్లి తెలిపారు. మేడపైభాగంలో పిట్టగోడ లేకపోవడంతో ఆరవేసిన బట్టలు తీసుకునే సందర్భంలో జారిపడినట్లు వార్డెన్ తెలిపారు. విద్యార్థిని తల్లిదండ్రులకు ఈ సమాచారం అందించి వారికి అప్పగించినట్లు తెలిపారు. ఈ విషయం కాకినాడ పై అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. స్టాబ్‌కు పిట్టగోడ నిర్మించమని అధికారులకు ఎన్ని సార్లు దరఖాస్తు చేసినా పట్టించుకోలేదని వార్డెన్ తెలిపారు. అయినా సిబ్బంది నిర్లక్ష్యం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

## ఘనంగా కనకదుర్గమ్మ వారి వసంతి నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి కొండదిగువన తొలిపావాంచ వద్ద ఉన్న కనకదుర్గమ్మ వారి ఆలయంలో శుక్రవారం ఘనంగా వసంతి నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ముందుగా పండితులు విఘ్నేశ్వరుని పూజ పుణ్య వచనముతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎమ్.జితేంద్ర,దేవస్థానం ట్రస్టీ పర్వత.రాజబాబు, ఎఈవో వైయస్ఆర్.మూర్తి, సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్, ఎఎమ్ సి వైస్ చైర్మెన్ మడ్డు.వీరబాబు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల సంరక్షణకోసం కార్యక్రమాలు

యానాం : బాలికలు సమాజంలో వారి సంరక్షణకోసం అనేక కార్యక్రకమాలు నిర్వహిస్తున్నట్లు పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియంలో స్త్రీ మరియు శిశుసంక్షేమశాఖ ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో 7, 8, 9 తరగతులకు చెందిన బాలబాలికలకు పరీక్షల సమయంలో ఏవిధంగా చదివి విజయం సాధించాలో అనే అంశంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిపాలనాధికారి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. సమాజంలో బాలికల సంరక్షణకోసం పుదుచ్చేరి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి వారి అభ్యున్నతికి కృషిచేస్తుందన్నారు. బాలికలకు ఏ సమస్య వచ్చినా నేరుగా సంబంధిత అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ మరియు శిశుసంక్షేమశాఖ అధికారి చింతారామజోగి, డైరెక్టర్ యశ్వంతయ్య, అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్. వరలక్ష్మి, సిడిపిఒ జె జయప్రియ, విద్యాశాఖ అధికారి కాలేసాయినాద్, డాక్టర్ సీతారామక్రిష్ణారావు, ఎస్‌పి రెడ్డి, నున్నా రామకృష్ణారావు, మల్లిపూడి ఉదయశ్రీ రామవినయ్, తదితరులు ప్రసంగించారు.

## అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదు

తాళ్లరేవు : నీలపల్లిలోని రేవువారిపేటకు చెందిన దళితుల స్మశానవాటిక అభివృద్ధి అడ్డుకోవడం సరికాదని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘ అధ్యక్షుడు రేవు అప్పలరాజు అన్నారు. నీలపల్లి తానేటి కాలువ ప్రక్కనే ఉన్న 20 సెంట్ల స్థలాన్ని అనేక ఏళ్ళుగా స్థానిక దళితులు స్మశానవాటికగా ఉపయోగించుకుంటున్నారనారు. ఈ స్మశానాని దళిత సర్పంచి పంచాయతీ తీర్మానంతో అభివృద్ధి చేయడాన్ని అడ్డుకోవడం దారుణం అన్నారు. ఈ విషయంలో రాధాంతచేయడం తగదన్నారు. దళిత సర్పంచ్‌పై కులవివక్షత చూపుతున్న వారిని వెంటనే అరెస్టుచేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## వైజాగ్ స్టీల్‌ప్లాంట్ మార్చ్‌ను జయప్రదం చేసిన వారందరికి సిఐటియు ధన్యవాదాలు

విశాఖపట్నం : వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు స్వంతగనులు కేటాయించాలని, స్టీల్‌ప్లాంట్ వాటాలను విక్రయించరాదని, నిర్వాసితులకు శాశ్వత ఉపాధి కల్పించాలని కోరుతూ స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఏప్రిల్5న స్టీల్‌మార్చ్ జరిగింది. వైజాగ్ స్టీల్ స్థూపం (కూర్మన్నపాలెం జంక్షన్ హైవే) నుండి ప్రారంభమై గాజువాక,ఎయిర్‌పోర్టు, ఎన్ఏడి జంక్షన్, కరాసా, కంచరపాలెం, రైల్వే న్యూకాలనీ, దొండపర్తి, డైమండ్‌పార్క్, ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా విశాఖ ఉమెన్స్ కాలేజీ (పాత జైలురోడ్డు వద్ద) వరకు సాగింది. అనంతరం ఉమెన్స్ కాలేజ్ ఎదురుగా బహిరంగసభ జరిగింది. స్టీల్‌ప్లాంట్ కార్మికులు, ఉద్యోగులు, ఆఫీసర్లు, స్టీల్‌ప్లాంట్ నిర్వాసితులు పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగాల కార్మికులు పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలియజేసారు. 25 కి.లో మీటర్లు సాగిన ఈ పాదయాత్రలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.గఫూర్, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు, స్టీల్ ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, సిఐటియు నగర, జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో పాల్గొని జయప్రదం చేసిన వివిధ కార్మికసంఘాలకు, కార్మికులకు, ప్రత్యేకంగా, పరోక్షంగా సహకారం అందించిన విశాఖ ప్రజలకు పత్రికా మిత్రులకు సిఐటియు నగర కమిటీ ధన్యవాదాలు తెలుపుతున్నాదన్నారు.

## ప్రత్యేక హెూదాకై టిడిపి పోరుబాట



పెద్దాపురం : ప్రత్యేక హెూదా సాధనలో భాగంగా శుక్రవారం ఉదయం పెద్దాపురం పట్టణ తెలుగుదేశం కార్యకర్తలు స్థానిక మునిసిపల్ సెంటర్‌నుండి సామర్లకోట మటన్ సెంటర్ వరకు బైక్‌ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీకి మునిసిపల్ ఛైర్మన్ రాజాసూరిబాబురాజు ఆధ్వర్యం వహించగ, పట్టణ టిడిపి కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ర్యాలీ పట్ణంలో ఆంజనేయ స్వామి గుడిసెంటర్, వేములవారి సెంటరు, వెంకటేశ్వరస్వామి దేవాలయం సెంటర్, దర్గా సెంటర్, మరిడమ్మ గుడి సెంటర్, పాతబస్టాండ్ సెంటర్ మునిసిపల్ సెంటర్ మీదుగా సామర్లకోట చేరడం జరిగింది. ఈ ర్యాలీలో కార్యకర్తలు ప్రత్యేకహెూదా సాధించాలని నివాదాలు చేస్తు ర్యాలీని నిర్వహించారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలకార్యకర్తలు,కౌన్సిలర్లు, పలువురు పాల్గొన్నారు.

## పారదర్శకంగా రెవిన్యూ సేవలు అందించాలి

### ఆర్.డి.వో ఎల్.రఘుబాబు




కాకినాడ : కాకినాడ డివిజన్ నందు గల తహశీల్దార్ లతో కాకినాడ ఆర్.డి.వో. కార్యాలయములో ఆర్.డి.వో. ఎల్ రఘు బాబు అద్యక్షతన సమావేశము దివి. ఈ రోజు ఉదయము 9.00 గంటలకు జరిగినది. ఈ.కె.వై.సి అనుసందానము కానీ వ్యక్తులకు వారి ఆధార్‌ను సంక్షేమ కార్యక్రమములకు అనుసంధానము చేయాలని దీనిని అత్యంత ప్రభుత్వ ప్రదాన్యత కార్యక్రమము అయినందున ఈ.కె.వై.సి అనుసంధానము వెంటనే చేయాలని, ఈ.కె.వై.సి ఆధార్ అనుసంధానము గ్రామ పంచాయితీల నందు కూడా నమోదు చేయుటకు పంచాయితీ కార్యదర్శుల తోనూ మండల పరిషత్ అధివృద్ధి అధికారులతో తహశీల్దార్ లు సమన్వయ పర్చుకోవాలని ముఖ్యముగా నీటి తీరువా వసూళ్ళ లక్ష్యం వేగవంతము చేయాలని మీకోసము గ్రీవియన్స్ పిటిషన్ లపై వెంటనే స్పందించాలని, 5 వ విడత జన్మభూమిలో వచ్చిన దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని, గౌరవ ముఖ్యమంత్రి వారి నుండి వచ్చిన అర్జీలు మరియు ప్రభుత్వ పరముగా ఇచ్చిన హామీలపై చర్యలు తీసుకోవాలని, కార్యాలయపు ఆఫీసు పైల్స్ వెంటనే పరిస్కరించాలని, ఆధార్ బయోమెట్రిక్ హాజరు మరియు ఈ-ఆఫీసు అమలకు చర్యలు తీసుకోవాలని, అదేవిధముగా ఇతర రెవిన్యూ అంశములు అయిన ఇండ్ల స్థలాల పంపిణీ, రైతుసేవలో రెవిన్యూ శాఖ, సర్వే, 22ఎ నిషిద్ధ జాబితా, రెవిన్యూ ఉద్యోగుల పదోన్నతులు, కోర్టు కేసులు, వెబ్ ల్యాండ్ తదితర రెవిన్యూ అంశములపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాకినాడ డివిజన్ నందలి తహశీల్దార్ లను ఆదేశించియున్నారు. ఈ యొక్క సమావేశములో కాకినాడ డివిజన్ నందలి తహశీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా, రైల్వేజోన్ కోరుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారంనాడు నగరంలో శ్రీనగర్ వద్దగల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి అక్కడ నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తెలుగుదేశం ప్రెసిడెంట్ అల్లూరి సత్యనారాయణరెడ్డి, సిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.వి. రమణరావు, జనరల్ సెక్రటరీ పి. లక్ష్మి శివప్రసాద్, వెంకటేశ్వర రెడ్డి, వెంకన్న, తాతబాబు, గంగరాజు, సత్తిరాజు, గురుచారి, శంకరరెడ్డి, శివ, నెల్ల రాజు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.


# పోలియో రహిత సమాజమే రోటరీ లక్ష్యం

### క్లబ్ గవర్నర్ రామారావు




అమలాపురం : ప్రపంచ వ్యాప్తంగా పోలియో రహిత సమాజమే రోటరీ క్లబ్ లక్ష్యమని అంతర్జాతీయ రోటరీ జిల్లా 3020 గవర్నరు రొటేరియన్ జీ వీ రామారావు స్పష్టం చేసారు. అంతర్జాతీయ రోటరీ జిల్లా 3020 గవర్నరు రొటేరియన్ జీ వీ రామారావు అధికారిక పర్యటనగా భాగంగా అమలాపురం విచ్చేసారు. కోనసీమలో గల అమలాపురం, ముమ్మిడివరం, మురమళ్ల, కొత్తపేట, రాజోలు, మలికిపురం, రావులపాలెం క్లబ్బు మెంబర్లు అందరిని సుమారు 100 మందితో భట్లపాలెం బీవీసి ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ ద్వారా చేస్తున్న, చేయవలసిన పలు కార్యక్రమాలపై చర్చించారు. పోలియో వ్యాధి భారతదేశంలో పూర్తిగా నిర్మూలించడమైందని, అక్షరాస్యత పూర్తిగా అభివృద్ధి చేయుటకు సంకల్పించిందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్త పోలియో నిర్మూలనకు రూ.150 కోట్లు రోటరీ సంస్థ ద్వారాను, రూ.300 కోట్లు బిలిగేటెస్ ఫౌండేషన్ ద్వారాను వెచ్చించడం జరుగునని తెలిపారు. ఇంకా పాకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్ దేశాలలో మాత్రమే పోలియో ఉందని అన్నారు. కోనసీమలో గల క్లబ్బులు పరిధిలోగల ప్రజలకు అవసరమైన సహాయసహకారాలు అందించాలని తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేసారు. అనంతరం అమలాపురం పట్టణ సీనియర్ న్యాయవాది కూచిమంచి మల్లపరాజురను 45 సంవత్సరాలుగా రోటరీ సంస్థ ద్వారా సేవలు అందిస్తున్నంకుగానూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోనసీమలో 7 క్లబ్‌ల సభ్యులు, అసిస్టెంట్ గవర్నర్లు, అమలాపురం సభ్యులు పాలగుమ్మి వినాయక్, వరదా మల్లేశ్వరరావు, కొల్లూరి ప్రసాద్, కంకటాల వెంకటేశ్వర రావు, మాచిరాజు నరసింహారావు, అబ్బిరెడ్డి సురేష్, మాకిరెడ్డి ఆదినారాయణ, వూటుకూరి సుబ్రహ్మణ్యం, యక్కల కుమార్, అప్పన వీరన్న, సయ్యేద్ హమీద్ పాషా పాల్గొన్నారు.

# దేశాభివృద్ధి భాజపాతోనే సాధ్యం : నల్లా పవన్‌కుమార్



అమలాపురం : భారతదేశం అన్నిరంగాల్లోనూ అభివృద్ది ఒక్క భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్య దర్శి నల్లా పవన్‌కుమార్ అన్నారు. భారతీయ జనతా పార్టీ 39వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురష్కరించుకుని అమలాపురం పట్టణంలో రవణం వీధి, గండువీధి, రవణం మల్లయ్య వీధి, మాచిరాజు వీధి నాలుగు వీధుల కూడలిలో పార్టీ పతాకాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లా పవన్ గారు ఆవిష్కరించిన ఘనంగా వేడుకలు నిర్వహించారు. ప్రతిఇంటికి జెండాలను, కరపత్రాలను పంపిణీ చేసారు. తొలి బిజెపి జాతీయ అధ్యక్షులు వాజ్‌పేయి, అద్వానీలు దేశానికి ఎంతగానో సేవ చేస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతర కృషి చేసారని కొనియాడారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు వినియోగించుటలో టీడీపీ పూర్తిగా విఫలమైందని, విభజన హామీలను పూర్తిగా అమలు చేసి, ప్రత్యేక హెూదా సరిపడా నిధులు కూడా ఆంధ్రప్రదేశ్‌కు అందిస్తారని అన్నారు. రాబోయే 2019లో తెలుగు రాష్ట్రాలలో జెండా ఎగురవేస్తామని జోస్యం చెప్పారు. వారోత్సవాల్లో భాగంగా అన్ని గ్రామాలలో పర్యటించి పలు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అవినీతి రహిత సమాజం కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. కుల, మత, వర్గ విభేదాలు లేకుండా ప్రజలు అన్ని రాష్ట్రాలలో పట్టం కడుతున్నారన్నారు. ప్రతిపక్షాలు ఓటు బ్యాంకు రాజకీయం చేసే నాయకులకు ఇక కాలం చెల్లిందని మోదీ జెట్ స్పీడుతో దేశాన్ని ముందుకు తీసుకెళుతున్నారని, అంతర్జాతీయ స్థాయిలో మహెూన్నత స్థానాన్నికి భారత్‌ను తీసుకెళతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్‌ఛార్జి బసవా సింహాద్రి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గంగన్నస్వామి, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దేశినీడి కిరణ్, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు అరిగెల నాని, యువమోర్చా జిల్లా కార్యదర్శి గనిశెట్టి అరవింద్, పట్టణ ప్రధాన కార్యదర్శి నల్లా కరుణాకర్, పట్టణ ఉపాధ్యక్షుడు కాటా బాలయ్య, తూము నాయుడు, పట్టణ కోశాధికారి సలాది నాగేశ్వరరావు, జీ నాగరాజు, ఉపద్రష్ట ఆదిత్య, కాశిన ఫణీంద్ర, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు.

# ఇద్దరు న్యాయమూర్తులు బదిలి

విజయనగరం: విజయనగరం ఒకటవ అదనపు న్యామూర్తిగా పనిచేస్తున్న వి.వేంకటేశ్వరరావును పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు 9వ అదనపు న్యాయమూర్తిగా బదిలీ చేశారు. ఈ స్థానంలో విశాఖపట్నం జిల్లా ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి పనిచేస్తున్న ఏ.వరప్రసాద్‌ను నియమించారు. ఈ మేరకు ఉమ్మడి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే పార్వతీపురం రెండవ అదనపు న్యాయమూర్తిగా పనిచేస్తున్న హెచ్.చంద్రశేఖర్‌ను నెల్లూరు జిల్లాకు బదిలీ చేశారు. ఈయన స్థానంలో జిల్లా ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న ఇ.భీమారావును నియమించారు.



విశాఖపట్నం జిల్లా 2018-2019 వార్షిక రుణ ప్రణాళిక కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం విడుదల చేశారు. ఈ సంవత్సరం వార్షిక ప్రణాళిక రూ.19836కోట్లుగా నిర్ణయించారు. ఇది క్రితం సంవత్సరం కంటే 25శాతం ఎక్కువ. ఇందులో ప్రాధాన్యతారంగాలకు రూ.10,836 కోట్లు కేటాయించారు. దీనిలో వ్యవసాయ రంగానికి రూ.3,833కోట్లు, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పారిశ్రామిక రంగానికి రూ.4,500 కోట్లు, ఇతర ప్రాధాన్యతా రంగాలకు రూ.2,503కోట్లుగా నిర్ణయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకులు, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి రుణ ప్రణాళికలను సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ముఖ్యంగా వ్యవసాయ రుణాలకు, సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమలకు ప్రాధాన్యత ఇవ్వాలని బ్యాంకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ఎల్‌డిఎం జెఎల్‌ఎన్.మూర్తి, ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ వై.నాగరాజ సుకుమార్, శ్రీ సూర్యనారాయణ, శ్రీనివాసరావు, వీరభద్రరావు, కెనరా బ్యాంకు నుండి జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ శాఖ వెబ్‌సైట్ హ్యాక్!

దిల్లీ: భారత రక్షణ శాఖ అధికారిక వెబ్‌సైట్ హ్యాక్ అయ్యిందని అధికారులు వెల్లడించారు. వెబ్‌సైట్‌ను తిరిగి తమ అధీనంలోకి తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. వెబ్‌సైట్‌లో చైనీస్ అక్షరాలు కనిపిస్తున్నట్లు చెప్పారు.

చైనా హ్యాకర్లు వెబ్‌సైట్ హ్యాక్ చేశారేమోనని అధికారులు భావిస్తున్నారు. వెబ్‌సైట్ నిర్వహిస్తున్న నేషనల్ ఇన్‌ఫర్‌మేటిక్స్ సెంటర్ తిరిగి వెబ్‌సైట్‌ను తమ అధీనంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోందని రక్షణ శాఖ అధికార ప్రతినిధి వెల్లడించారు. ఇది చైనా హ్యాకర్ల పనే అయ్యి ఉంటుందని మరో అధికారి తెలిపారు. రక్షణ శాఖ వెబ్‌సైట్ విషయంలో తగిన చర్యలు తీసుకుంటున్నామని రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ట్వీట్ చేశారు.

# జైలు భోజనం

### - నిరాకరించిన సల్మాన్ - చెక్క మంచం, రగ్గు, కూలర్ - అంతే వసతులు



జోధ్‌పూర్: కృష్ణ జింకలను వేటాడిన కేసులో అయిదేళ్ల శిక్ష పడిన బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌ను జోధ్‌పూర్ సెంట్రల్ జైలుకు తరలించిన విషయం తెలిసిందే. సల్మాన్‌కు సాధారణ ఖైదీకి ఇచ్చే సదుపాయాలు మాత్రమే ఇచ్చారు. ఆయన నిద్ర లేని రాత్రి గడిపారని జైలు వర్గాలు వెల్లడించినట్లు సమాచారం. 106 నంబరు ఖైదీ అయిన సల్మాన్‌ఖాన్‌కు జైల్లోని అత్యంత భద్రత కలిగిన బ్యారక్ నంబరు 2ను కేటాయించారు. లైంగిక వేధింపుల కేసులో ఇదే జైల్లో ఉన్న ఆశారాం బాపు పక్కనే సల్మాన్ గది. వీరిద్దరికీ మధ్య కేవలం పరదా మాత్రమే ఉన్నట్లు సమాచారం. సల్మాన్ సెల్‌లో చెక్క మంచం, రగ్గు, కూలర్ మాత్రమే ఉన్నాయని జైలు సూపరింటెండెంట్ విక్రమ్ సింగ్ తెలిపారు.

సల్మాన్‌కు జైల్లో అందించే చపాతి, పప్పు ఇవ్వగా ఆయన నిరాకరించినట్లు సమాచారం. అయితే సల్మాన్ ఆశారాం బాపు ఇచ్చిన ఆహారం తీసుకున్నారని జైలు వర్గాలు తెలిపాయి. ఆశారాంకు ప్రతి రోజూ సాయంత్రం జైలుకు సమీపంలోని ఆశ్రమం నుంచి భోజనం వస్తుంది. అయితే ఆశారాం తన కోసం తెచ్చిన భోజనం అందించగా సల్మాన్ స్వీకరించారు. అలాగే ఆశారాం తన పరుపు ఇవ్వడానికి ప్రయత్నించగా.. సల్మాన్ దాన్ని నిరాకరించారట. సల్మాన్ నేలపైనే రగ్గు వేసుకుని పడుకున్నారట. రాత్రి మొత్తంలో సల్మాన్ రక్తపోటు మూడు సార్లు పెరిగినట్లు జైలు వర్గాలు తెలిపాయి. అయితే వైద్యులు నిరంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తూనే ఉన్నారని, రక్తపోటు తగ్గడానికి ట్యాబ్లెట్ ఇచ్చారని చెప్పారు. త్వరలో ఆయన బెయిల్ పిటిషన్‌పై విచారణ జరగనుంది. జింకల వేట కేసులోనే సల్మాన్ 1998, 2006, 2007 సంవత్సరాల్లో మొత్తం 18 రోజులు ఆయన ఇక్కడ గడిపారు.

# స్వల్ప లాభాలతో ముగిసిన స్టాక్‌మార్కెట్లు

ముంబయి: వారాంతంలో దేశీయ మార్కెట్లు లాభనష్టాల్లో ఊగిసలాడాయి. అమెరికా, చైనా మధ్య మరోసారి వాణిజ్య యుద్ధ ఛాయలు నెలకొనడంతో పాటు మదుపర్ల లాభాల స్వీకరణ మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీనికి తోడు వచ్చే వారం నుంచి త్రైమాసిక ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో మదుపర్లు ఆచితూచి వ్యవహరించారు.

దీంతో మార్కెట్ ఆద్యంతం తీవ్ర ఒడుదొడుకులను ఎదుర్కొన్న సూచీలు చివరకు కాస్త కోలుకుని స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి.

శుక్రవారం ఉదయం 60 పాయింట్లకు పైగా నష్టంతో ట్రేడింగ్‌ను ఆరంభించిన సెన్సెక్స్ రోజంతా స్తబ్దుగా సాగింది. చివరి గంటల్లో కాస్త తేరుకున్నా చెప్పుకోదగ్గ లాభాలేవీ కన్పించలేదు. మార్కెట్ ముగిసే సమయానికి 30 పాయింట్లు లాభపడ్డ సూచీ 33,627 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ కూడా అత్యల్పంగా 6 పాయింట్ల లాభంతో 10,332 వద్ద ముగిసింది.

ఎన్ఎస్ఈలో లుపిన్, భారత్ పెట్రోలియం, టైటాన్, హిందుస్థాన్ పెట్రోలియం, అదానీ పోర్ట్స్ తదితర షేర్లు లాభపడగా.. ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, వేదాంతా లిమిటెడ్, కోల్‌ఇండియా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు స్వల్పంగా నష్టపోయాయి.

# తొలి వన్డేలో భారత్ విజయం



నాగ్‌పూర్: మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇక్కడ ఇంగ్లండ్ మహిళలతో జరిగిన మొదటి మ్యాచ్‌లో భారత్ మహిళలు వికెట్ తేడాతో విజయం సాధించి శుభారంభం చేశారు. ఇంగ్లండ్ నిర్దేశించిన 208 పరుగుల లక్ష్యాన్ని భారత్ 49.1 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి ఛేదించింది. భారత క్రీడాకారిణుల్లో స్మృతీ మంధాన(86;109 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్లు) రాణించి విజయంలో ప్రధాన భూమిక పోషించింది. స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 41 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడినప్పటికీ మంధాన సమయోచితంగా బ్యాటింగ్ చేసింది. ఆమెకు జతగా హర్మన్ ప్రీత్ కౌర్(21), దీప్తి శర్మ(24)లు మోస్తరుగా ఆడి విజయానికి సహకరించారు.

అంతకముందు ఇంగ్లండ్ తొలుత బ్యాటింగ్ చేసి 49. 3 ఓవర్లలో 207 పరుగులు చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ జట్టులో డానియల్లీ వ్యాట్(27), బీమౌంట్(37), నటాలీ స్కీవర్(21), డానియెల్లీ హజెల్(33)లు ఫర్వాలేదనిపించగా, ఫ్రాన్ విల్సన్(45) ఆకట్టుకుంది.తొలి వికెట్‌కు 71 పరుగుల భాగస్వామ్యాన్ని జత చేసిన ఇంగ్లండ్ పదిహేను పరుగుల వ్యవధిలో మూడు వికెట్లను నష్టపోయి కష్టాల్లో పడింది. ఆపై ఫ్రాన్ విల్సన్ బాధ్యతాయుతంగా బ్యాటింగ్ చేసి ఇంగ్లండ్‌ను ఆదుకుంది. చివర్లో తొమ్మిదో వరుస బ్యాట్స్‌వుమన్ హజెల్ కుదురుగా బ్యాటింగ్ చేయడంతో ఇంగ్లండ్ రెండొందల పరుగుల మార్కును దాటింది. భారత బౌలర్లలో పూనమ్ యాదవ్ నాలుగు వికెట్లు, ఏక్తా బిస్త్ మూడు వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించగా, దీప్తి శర్మకు రెండు వికెట్లు, జులన్ గోస్వామి వికెట్ తీశారు.

# అఖిలపక్ష సమావేశానికి వెళ్లం: పవన్



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, రాష్ట్ర విభజన చట్టం హామీల అమలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం వామపక్షాలతో కలిసి పోరాటం చేయనున్నట్లు జనసేనపార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రకటించారు. విజయవాడలో పాదయాత్ర అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తెదేపా కొన్ని ఒత్తిళ్లకు లొంగి ప్రత్యేక హోదా కోసం పోరాడలేదని వ్యాఖ్యానించారు. రేపటి అఖిలపక్ష సమావేశానికి వెళ్లబోమని పవన్‌తో పాటు వామపక్షాల నేతలు స్పష్టం చేశారు.

రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు అప్పులు, తెలంగాణకు ఆస్తులు కేటాయించి అప్పటి కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఆ సమయంలో ఏపీకి న్యాయం జరగాలన్న ఉద్దేశంతో భాజపా, తెదేపాకు మద్దతిచ్చినట్లు స్పష్టం చేశారు. అయితే హోదా విషయంలో కేంద్రం నాన్చుడు ధోరణి నిరసిస్తూ కాకినాడ, తిరుపతి సభల్లో మాట్లాడానని.. దానికి స్పందించి కేంద్రం ప్యాకేజీ ప్రకటన చేసిందని వివరించారు. అప్పుడు చంద్రబాబు ప్యాకేజీ బాగుందని, ప్రత్యేక హోదా సంజీవని కాదని చెప్పటం వల్లే హోదా రాలేదని అన్నారు. జనసేన ఏర్పాటు చేసిన నిజనిర్ధారణ కమిటీ నివేదిక కారణంగానే తెదేపాపై ఒత్తిడి పెరిగి పార్లమెంట్‌లో పోరాడేందుకు.. ఆ తర్వాత అవిశ్వాస తీర్మానం వరకూ వెళ్లిందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రేపు నిర్వహిస్తున్న అఖిలపక్ష సమావేశానికి వెళ్లబోమని ప్రకటించారు. రెండేళ్ల ముందు అఖిలపక్షం ఏర్పాటు చేస్తే బాగుండేదని వ్యాఖ్యానించారు. అసలు సమావేశం ఎజెండా ఏమిటో.. చంద్రబాబు మనసులో ఏముందో తెలియకుండా సమావేశానికి ఎలా వెళ్తామని ప్రశ్నించారు. ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలని పవన్ కోరారు.

### మరో ప్రజా ఉద్యమం రావాలి: మధు

విశాఖ ఉక్కు కర్మాగారం కోసం అప్పట్లో పోరాడిన విధంగా మరో ప్రజా ఉద్యమం రావాలని అప్పుడు ప్రత్యేక హోదా వస్తుందని సీపీఎం నేత మధు అభిప్రాయపడ్డారు. పార్లమెంట్‌లో అవిశ్వాస తీర్మానం చర్చకు రాకుండా చేయటం దారుణమన్నారు. నలుగురు ఎంపీలు అడ్డుకుంటే అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్ తిరస్కరిస్తారా అని ప్రశ్నించారు. ఈనెల 15న అనంతపురం, 24న ప్రకాశం, మే 6న విజయనగరం జిల్లాల్లో ఆందోళనలు చేయనున్నట్లు ప్రకటించారు.

చంద్రబాబు దిల్లీ పర్యటన సెల్ఫీలు దిగేందుకే తప్ప ఎలాంటి ప్రయోజనం లేదని సీపీఐ నేత రామకృష్ణ విమర్శించారు. శరద్‌పవార్‌తో పాటు వామపక్షాల అగ్రనేతల్ని కలిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు. చంద్రబాబులో చిత్తశుద్ధి కనిపించటం లేదని, అందుకే రేపటి అఖిలపక్ష సమావేశానికి తాము వెళ్లటం లేదని సీపీఐ, సీపీఎం నేతలు స్పష్టం చేశారు. తమ అభిప్రాయాల్ని గత సమావేశంలోనే ప్రభుత్వానికి వివరించామన్నారు.

# ఆర్‌బీఐకు సీబీఐ సెగ




ముంబై: పంజాబ్‌నేషనల్ బ్యాంకు కుంభకోణం కేసు ఆర్‌బీఐ మెడకు బాగానే చుట్టుకున్నట్లు కనిపిస్తోంది ఇప్పటికే కేంద్ర బ్యాంకు ప్రాతపై ఆరా తీస్తున్న సీబీఐ మరింత వేగం పెంచింది. తాజాగా స్కాం చోటుచేసుకున్న కాలం నాటి అధికారులపై దృష్టి పెట్టింది. ఈ క్రమంలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మాజీ డిప్యూటీ గవర్నర్‌ను శుక్రవారం ప్రశ్నించింది. దాదాపు రూ.13,500 కోట్ల మేర పీఎన్‌బీ భారీ కుంభకోణం చోటు చేసుకోవడానికి ప్రధాన కారణం ఆర్‌బీఐ సరియైన ఆడిట్ చేపట్టలేకపోవడమేనని సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ కేవీ చౌదరి ఆరోపించిన నేపథ్యంలో సీబీఐ మరింత చురుకుగా కదులుతోంది. ఈ నేపథ్యంలో తాజా చర్య ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే ఆ అధికారి పేరు మాత్రం వెల్లడి కానప్పటికీ 2011-16 కాలంలో ఆయన ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్‌గా ఉన్న హెచ్ ఆర్ ఖాన్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

పీఎన్‌బీ స్కాం విషయంలో తొలిసారి ఆర్‌బీఐ అధికారులను కూడా ఇప్పటికే విచారించింది సీబీఐ . ఆర్‌బీఐకు చెందిన నలుగురు సీనియర్ ఆర్‌బీఐ అధికారులను సీబీఐ ప్రశ్నిస్తున్నట్టు సంబంధిత వర్గాలు చెప్పాయి.

నలుగురు ఆర్‌బీఐ ఎగ్జిక్యూటివ్‌ల్లో ముగ్గురు చీఫ్ జనరల్ మేనేజర్లు, ఒకరు జనరల్ మేనేజర్ ఉన్నారు. మోదీ, చౌక్సిలకు జారీచేసిన లెటర్స్ ఆఫ్ అండర్‌టేకింగ్(ఎల్ఓయూ) జారీచేయడం విషయం సెంట్రల్ బ్యాంకుకు తెలుసా? లేదా? అనే విషయంపై ఆరా తీస్తున్నట్టు సమాచారం. ఎల్ఓయూ జారీ ప్రక్రియలో ఆడిటింగ్‌పై కూడా ప్రశ్నలు సంధిస్తున్నట్టు తెలుస్తోంది. అదేవిధంగా నీరవ్ మోదీ, మెహుల్ చౌక్సి సంస్థలకు ప్రయోజనం చేకూర్చేలా ఉన్న 80:20 గోల్డ్ ఇంపోర్ట్ స్కీమ్‌పై కూడా సీబీఐ విచారిస్తోంది. ఈ స్కీమ్ చౌక్సి, మోదీ సంస్థలకు ప్రయోజనం చేకూర్చేలా ఉందని కేంద్ర మంత్రి రవి శంకర్ ప్రసాద్ ఆరోపించిన సంగతి తెలిసిందే.

# ఐపీఎల్ ట్రోఫీతో సారథులంతా ఒకేచోట




ముంబయి: అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న ఐపీఎల్ మెగా టోర్నీ ఈ శనివారమే ప్రారంభంకానుంది. ఈ నేపథ్యంలో నిర్వాహకులు ఏర్పాట్లలో బిజీ అయ్యారు. మరోపక్క ఆటగాళ్లు సైతం వరుస ప్రాక్టీస్ సెషన్స్‌లో పాల్గొంటూ తీరిక లేకుండా గడుపుతున్నారు.ఈ ఏడాది ఐపీఎల్ ప్రారంభ వేడుకలకు అన్ని జట్ల కెప్టెన్లు హాజరు కాని సంగతి తెలిసిందే. కొన్ని కారణాల వల్ల ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ సారథులు రోహిత్ శర్మ, మహేంద్ర సింగ్ ధోనీ మినహా మిగతావారెవరూ ఆరంభ వేడుకల్లో పాల్గొనడం లేదని టోర్నీ నిర్వాహకులు తెలిపారు. ఐతే, ఈ ఏడాది ఒకే వేదికపై అన్ని జట్ల కెప్టెన్లను చూడలేకపోతున్నాం అని అభిమానులు నిరుత్సాహ పడిపోయారు. తాజాగా నిర్వాహకులు ఐపీఎల్ ట్రోఫీతో ఎనిమిది జట్ల సారథులతో ఫొటో షుట్ నిర్వహించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఐపీఎల్ ట్విటర్ పేజీ ద్వారా పంచుకున్నారు.

# ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షను నెరవేరుద్దాం..



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటేందుకు టీడీపీ కలిసిరావాలని వైఎస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి ధర్మాన ప్రసాదరావు పిలుపునిచ్చారు. ప్రత్యేక హోదా సాధన, విభజన హామీల అమలు కోసం వైఎస్ఆర్‌సీపీ ఎంపీలు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ధర్మాన మాట్లాడుతూ.. 2014 లో రాష్ట్ర విభజన సమయంలో నష్టపోయిన ఏపీకి పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. బీజేపీ, టీడీపీలు నాలుగేళ్లుగా అధికారం పంచుకుని హామీలను విస్మరించారని ఆయన అన్నారు.

ఇంకా ఆయన ఏమన్నారంటే.. టీడీపీ, బీజేపీ ప్రభుత్వాల తీరును హెచ్చరిస్తూ వైఎస్ఆర్‌సీపీ నాలుగేళ్లుగా పోరాటం చేస్తుంది. ఇటీవల కేంద్రంపై అవిశ్వాస తీర్మానం ఇచ్చిన ఐదుగురు ఎంపీలు పార్లమెంట్ సమావేశాలలో వీరోచిత పోరాటం చేశారు. వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన ప్రకటన మేరకు ఎంపీలు తమ పదవులకు రాజీనామా చేసి . ఆమరణ దీక్షలు ప్రారంభించారు. ఏడాది క్రితమే మా అధినేత ఈ నిర్ణయాన్ని ప్రకటించాంరని ధర్మాన గుర్తు చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు, తన మంత్రి వర్గ సభ్యులు మసిపూసి మారడి కాయ చేస్తున్నారని విమర్శించారు.

అంతేకాక తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ధర్మాన మండిపడ్డారు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష మేరకు ఎంపీలు రాజీనామా చేయాలని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. ఆ ఐదుగురు ఎంపీలు ఆంధ్రులకు ప్రతినిధులు అయితే టీడీపీ ఎంపీలు ఈ విషయంలో ముందుకు రావడం లేదన్నారు. సంప్రదింపులకు, మభ్యపెట్టడానికి ఇది సమయం కాదు. రాజీనామాలు చేయటమే మన ముందున్నకర్తవ్యం. టీడీపీ ఎంపీలు కూడా రాజీనామాలు చేస్తే దేశం మొత్తం ఏపీ వైపు చూస్తుంది. మొత్తం 25 మంది ఏపీ ఎంపీలు రాజీనామా చేస్తే కేంద్రం దిగొస్తుంది.

చంద్రబాబు ఢిల్లీ వెళ్లి ఏం సాధించారు.. ఢిల్లీలో రహస్య మంతనాలు తప్ప.. ఏపీ ప్రజల ఆకాంక్షను వివరించలేకపోయారు. ఇంకా అఖిలపక్షాన్ని పిలుస్తామని మభ్యపెట్టడం సరికాదు. చంద్రబాబు అవినీతిపై విచారణ జరుగకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. దోబుచులాటతో కాలయాపన చేయకండి. అని ధర్మాన టీడీపీపై విరుచుకుపడ్డారు. ఇప్పటికైనా చంద్రబాబు పొరపాటును ఒప్పుకుని తన ఎంపీలతో రాజీనామా చేయించాలని ఆయన సూచించారు. ప్రస్తుతం రాజీనామాలు చేయకపోతే ప్రజలు మిమ్మల్ని దోషులుగా నిలబెడతారని ఆయన హెచ్చరించారు. మన మందరం కలిసి బీజేపీపై పోరాటం చేద్దామని ధర్మాన పిలుపునిచ్చారు.

# వైజాగ్ కిట్టితో
## విశాఖ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంది

**సినీ నటి జయసుధ చేతుల మీదుగా ఇంటర్నేషనల్ మాతృ దినోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ**




విశాఖపట్నం సిటీః వీరుమామ వీ టీం ఈవెంట్స్ ఆధ్వర్యంలో మే 12 వ తేదీన సిరిపురం వుడా చిల్డ్రన్స్ ఏరినలో జరిగే ఇంటర్నేషనల్ మాతృ దినోత్సవ వేడుకల గోడపత్రికను ప్రముఖ హీరోయిన్ మరియు తల్లి పాత్రలకు పెట్టింది పేరైన జయసుధ కపూర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ప్రతి వేడుకను ఎంతో ఘనంగా నిర్వహించే వీరుమామ వీ టీం ఈవెంట్స్‌ను సినీ నటి జయసుధ అభినందిచారు. మహిళల సాధికారత కోసం వైజాగ్ కిట్టి ఇంకా అంతర్జాతీయ మహిళా అవార్డ్స్ వంటి గొప్ప కార్యక్రమాలను విశాఖ వేదికగా చేస్తున్నందుకు, విశాఖకు బ్రాండ్ ఇమేజ్ పెంచుతున్నందుకు వైజాగ్ కిట్టి సభ్యులను కొనియాడారు.

మామ్స్ రాక్ పేరిట నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో అందరు ఉచితంగా పాల్గొనవచ్చని మరిన్ని వివరాలకు 9000594866 నంబర్ లో సంప్రదించవచ్చని వైజాగ్ కిట్టి వైస్ ప్రెసిడెంట్ సునీతానంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవెంట్స్ హెడ్ రమేష్ కుమార్, షర్మిత మరియు లక్ష్మి సన్నిధి పాల్గొన్నారు.

# వెయిట్‌లిఫ్టింగ్‌లో మరో పతకం



గోల్డ్‌కోస్ట్: కామన్వెల్త్ గేమ్స్‌లో మన వెయిట్‌లిఫ్టర్లు పతకాల పంట పండిస్తున్నారు. తాజాగా పురుషుల 69 కేజీల విభాగంలో భారత్‌కు చెందిన దీపక్ లాథర్ కాంస్య పతకం గెలిచాడు. ఈ ఈవెంట్‌లో మొత్తం 295 కిలోల బ్రువు ఎత్తిన దీప్క్.. కాంస్యాన్ని కైవసం చేసుకున్నాడు. ఇప్పటికే రెండు స్వర్ణాలు సహా భారత్ పతకాల సంఖ్య నాలుగుకి చేరింది. రెండోరోజు ఉదయమే మహిళల 53 కేజీల విభాగంలో సంజితా చాను గోల్డ్ మెడల్ గెలిచిన విషయం తెలిసిందే.

# సరికొత్త శ్రేణులతో అనకాపల్లిలో
## ఎస్ఆర్ షాపింగ్ మాల్ పునఃప్రారంభం

- 10 సంవత్సరాల మీ ఆదరాభిమానాలు మరువలేనివి
- ప్రారంభోత్సవానికి హాజరుకానున్న ప్రముఖ సినీనటి లావణ్య త్రిపాఠి,
- అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద
- ఎస్.ఆర్. షాపింగ్‌మాల్ ఎండీ గోపీనాథ్ రెడ్డి వెల్లడి



అనకాపల్లిః విశాఖ నగరంతో పాటు రూరల్ ప్రాంతానికి ముఖద్వారమైన అనకాపల్లిలో ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ అయిన ఎస్.ఆర్. షాపింగ్ మాల్ అన్ని సరికొత్త హంగులతో ఈ నెల 7వ తేదీన పునఃప్రారంభం చేస్తున్నట్లు ఎస్ఆర్ షాపింగ్ మాల్ అధినేత గోపీనాథ్ రెడ్డి తెలియజేశారు. ఈ విషయమై శుక్రవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎస్.ఆర్. అధినేత గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఆర్ షాపింగ్ మాల్ స్థాపించిన నాటినుండి గత 10 సంవత్సరాలుగా మీ అందరి ఆదరాభిమానాలు చూరగొంటున్నందుకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు. మారుతున్న కాలానికి ఆనుగుణంగా వస్త్రప్రియుల అభిరుచులకు దగ్గరగా సరికొత్త షోరూం, స్టాక్, ఫ్యాషన్లతో పాటు అన్ని వర్గాల వారికి సమతుల్యంగా వస్త్రాలను అందించేందుకు ప్రత్యేక ఆఫర్లను తమ ఎస్ఆర్ షాపింగ్ మాల్ అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ షోరూం పునఃప్రారంభానికి ప్రముఖ సినీ నటి లావణ్య త్రిపాఠి (సొగ్గాడే చిన్ని నాయనా ఫేం) మరియు అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణలు హాజరుకానున్నారని తెలియజేశారు. వివాహాది శుభ కార్యాలకు వధూవరులకు కావలసిన అన్ని వస్త్రాలను, ప్రత్యేకంగా అందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

**ఎస్ఆర్ షాపింగ్ మాల్‌లో ఆఫర్ల వెల్లువ**

వస్త్రాభిమానుల డబ్బు ఆదాలో ఎస్ఆర్ షాపింగ్ మాల్ వారు భగస్వామ్యులుగానే భావించి ప్రతీ ఒక్కరికీ మిల్లు ఉత్పత్తి ధరలకే నాణ్యమైన వస్త్రాలు అందించేందుకు కృషి చేస్తుంటామన్నారు. నాణ్యమైన వస్త్రాలు, ఆకర్షణీయమైన వెరైటీలు, అత్యంత తక్కువ ధరలలో మా వద్ద వస్త్రాలు లభిస్తాయని, వస్త్రప్రియుల అభిరుచులకు తగిన విధంగా అన్ని రకాల వస్త్రాలను మిల్లులో ఉత్పత్తిదారుల వద్ద నుండి కొనుగోలు చేయడం వలనే ఎస్ఆర్ షాపింగ్ మాల్‌లో అత్యంత తక్కువ ధరలకు వస్త్రాలను అందించడం జరుగుతోందని చెప్పారు.

వివాహ షాపింగ్‌పై ఆకర్షణీయమైన బహుమతులు ప్రకటిస్తున్నట్లు ఎస్ఆర్ షాపింగ్ మాల్ అధినేత గోపీనాథ్ రెడ్డి తెలిపారు.

# తెలుగు ద్రోహుల పార్టీగా మిగిలిపోతుంది

**ఆమరణ దీక్షకు సిద్ధమైన వైకాపా ఎంపీలు - ఎమ్మెల్యే ఆర్కే రోజా**




న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ ప్రజలను నిలువునా మోసిగించిన తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తెలుగు ద్రోహుల పార్టీగా మిగిలిపోతుందని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే ఆర్కే రోజా అన్నారు. ప్రత్యేక హోదా కోసం వైఎస్సార్ సీపీ ఎంపీలు ఆమరణ దీక్షకు సిద్ధమయ్యారని చెప్పారు. పార్లమెంటు సాక్షిగా హోదా ఇస్తామని చెప్పి మోసం చేశారని వాపోయారు. ఏదో పొడిచేస్తానని ఢిల్లీకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ పరువు తీశారని మండిపడ్డారు. ప్రజలంతా ప్రత్యేక హోదా కోసం రోడ్లపైకి వచ్చినా టీడీపీ ఎంపీలు రాజీనామాలు చేయరా? అని నిలదీశారు. హోదా కోసం టీడీపీ ఎంపీలు తక్షణమే రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు.

**ఎంపీలకుసంఘీభావంగా..**

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా, ప్రత్యేక ప్యాకేజి కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపిలు రాజీనామాలు చేసి ఢిల్లీలో జరుగుతున్న అమరణ నిరహర దిక్షలకు ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త సనపల చంద్రమౌళి శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రాష్ట్రం, ప్రత్యేక హెూదా కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా కల్పించడం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభించడంతో పాటు, విద్యరంగానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. అదేవిదంగా విశాఖకు రైల్వేజోన్ కేటాయించాలని డిమాండ్ చేసారు.

ప్రత్యేక హెూదా ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తున్న వైకాపా ఎంపీలు, ఎమ్మెల్యేలతోపాటు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త సనపల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన మిథాలీ రాజ్



నాగ్‌పూర్: భారత మహిళల క్రికెట్ జట్టు సారథి మిథాలీ రాజ్ మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది. అంతర్జాతీయ మహిళా క్రికెట్లో అత్యధిక వన్డేలు ఆడిన క్రీడాకారిణిగా మిథాలీ రాజ్ చరిత్ర సృష్టించింది. ఇప్పటి వరకూ ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ చార్లెట్ ఎడ్వర్డ్స్ అత్యధికంగా 191 వన్డేలాడిన క్రీడాకారిణిగా జాబితాలో అగ్రస్థానంలో ఉంది. ఇప్పుడు మిథాలీ రాజ్.. ఎడ్వర్డ్స్‌ను దాటి అగ్రస్థానాన్ని దక్కించుకుంది. నాగ్‌పూర్ వేదికగా భారత్-ఇంగ్లాండ్ మహిళల మధ్య తొలి వన్డే జరుగుతోంది. ఈ వన్డే మిథాలీ రాజ్‌కు 192వది. దీంతో అంతర్జాతీయ మహిళా క్రికెట్లో అత్యధిక వన్డేలు ఆడిన క్రీడాకారిణిగా మిథాలీ రాజ్ చరిత్ర సృష్టించింది. 1999 జూన్‌లో మిథాలీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసింది. 192 వన్డేల్లో మిథాలీ 6,295 పరుగులు చేసింది. అంతేకాదండోయ్.. 10 ఇన్నింగ్స్‌ల్లో బౌలింగ్ చేసి 8 వికెట్లను కూడా తన ఖాతాలో వేసుకుంది. మహిళల వన్డే క్రికెట్‌లో 6వేల మైలురాయి అందుకున్న తొలి క్రికెటర్‌గా కూడా మిథాలీ రాజ్ రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. రెండుసార్లు భారత జట్టును ప్రపంచకప్ ఫైనల్‌కు తీసుకెళ్లిన ఏకైక కెప్టెన్ మిథాలీ రాజ్ కావడం విశేషం.

# రాష్ట్రాభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది

**అభివృద్ధి నిరోధకులు తెదేపా నేతలు .. విశాఖ భూదందా తెదేపా పుణ్యం కాదా?**

**జగన్‌ను ఎదుర్కోలేకే భాజపాపై విమర్శలు .. భాజపా నేత విష్ణుకుమార్‌రాజు**



విజయవాడ: వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేకే తెలుగుదేశం పార్టీ తమను టార్గెట్ చేసిందని భాజపా శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్‌రాజు ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ 39వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న విష్ణుకుమార్ రాజు పార్టీ జెండా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలను ఏకపక్షంగా నిర్వహిస్తోందని... ప్రతిపక్షాలు ప్రజా సమస్యలను ప్రస్తావిస్తే మైక్ కట్ చేస్తున్నారని ఆరోపించారు. విశాఖలో భూ కుంభకోణాలకు కారణం తెదేపా మంత్రి కాదా? అని ప్రశ్నించారు. విశాఖ భూ కంభకోణంలో సిట్ దర్యాప్తు ఎందుకు నిలిపివేశారు? పేదల దగ్గర భూ సమీకరణ పేరిట భూమి సేకరించి వుడాకి ఇవ్వలేదా? అని ప్రశ్నించారు. భూ కుంభకోణాల్లో భీమిలి నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. పవన్‌కల్యాణ్ సహా ప్రజాస్వామ్యంలో ఎవరికైనా నిరసనలు తెలిపే హక్కు ఉంటుందన్నారు. రాష్ట్రాభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని, తమపై ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.

# ప్రత్యేక హెూదాపై కాంగ్రెస్‌ది అంతులేని పోరాటం



విశాఖపట్నం : ఎన్డీయే ప్రభుత్వం క్రూరమైన చర్యలను ఖండిస్తున్నామని ఏపీసీసీ అధ్యక్షులు రఘువీరా రెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న దీక్షలో భాగంగా ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరవై పార్టీలు అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇచ్చినా, మోదీ పరుగెత్తిపోయాడని, మోదీ ఒక పిరికిపంద అంటూ తూర్పారబట్టారు. పార్లమెంటులో చర్చకు రాకుండా సమావేశాలను నిరవధిక వాయిదా వేయడాన్ని ఖండిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు సాగిస్తూ అవిశ్వాసం తీర్మానాన్ని సభలో చర్చకు రానీయకుండా సమావేశాలు నిరవధికంగా వాయిదా వేయడం అప్రజాస్వామిక చర్య అని, రఘువీరా ఎద్దేవా చేశారు. ఆర్థిక నేరస్తులు లలిత్ మోదీ, నీరవ్ మోదీలు పోలీసులకు, దొరక్కుండా ఎలా పారిపోయారో, ఆ రకంగా చట్టానికి, పార్లమెంటుకు దొరక్కుండా పోయిన నేరస్తుడు, క్రిమినల్ మోదీ అని తీవ్రంగా విమర్శించారు. విభజన తరువాత ఆంధ్రకు ప్రత్యేక హెూదా కల్పిస్తామని మాట ఇచ్చి తరువాత ప్రత్యేక ప్యాకేజీ ఇస్తున్నామంటే అందుకు రాష్ట్ర ప్రభుత్వం తందానతాన అని ఒప్పుకుందని విమర్శించారు. ఈ నెల 11న కాంగ్రెస్ పెద్దలతో నాలుగేళ్ల పోరాటాలపై సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని ఈ సందర్భంగా చెప్పారు. ఈ సమావేశంలో సీపీఐ సహాయ కార్యదర్శి సత్యనారాయణ, మాజీ మంత్రి కొండ్రు మురళి, పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బెహరా భాస్కరరావు, పీసీసీ సెక్రటరీ మూల వెంకటరావు, పేడాడ రమణి కుమారి, గుంటూరు భారతి, మాజీ వుడా చైర్మన్ రవి, కందుల నాగరాజు, కంటుముచ్చు తాతారావు, సింకా, యర్రంశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కులపై ప్రశ్నిస్తే అణగదొక్కుతున్నారు



విజయవాడ: తన జీవితం ఐదుకోట్ల ఆంధ్రులకు అంకితమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విభజన సమస్యలపై తాము అలుపెరుగని పోరాటం చేస్తుంటే... ప్రతిపక్ష పార్టీ అండ చూసుకుని భాజపా రాష్ట్రంలో కుటిల రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని ఆదుకుంటామని చెప్పిన భాజపా ఇప్పుడు నమ్మకద్రోహానికి పాల్పడుతోందన్నారు. విభజన హక్కుల కోసం జాతీయ స్థాయిలో పోరాడుతున్న తనపై వైకాపా నేతలు ఆరోపణలు చేస్తున్నారని.. నమ్మించి మోసం చేసిన ప్రధాని మోదీపై మాత్రం ఈగ వాలనీయడం లేదన్నారు. వైకాపా నేతలు కేసుల మాఫీ కోసమే భాజపా కుమ్మక్కయారని ఆరోపించారు. హామీలు నెరవేర్చాలని కోరితే కేంద్రం అడుగడుగునా అణగదొక్కే ప్రయత్నం చేస్తోందని చంద్రబాబు అన్నారు.

విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ హాల్‌లో జరిగిన బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com